సాక్షి 24|7
సంగారెడ్డి
గురువారం 4-1-2018


సంగారెడ్డి కూరగాయల మార్కెట్

కొరగాయలు

- పట్టణ ప్రాంతాల్లో కూరగాయల కొరత
- డిమాండుకు అనుగుణంగా లేని దిగుబడి
- సాగు విస్తీర్ణం పెంపునకు ప్రత్యేక క్లస్టర్లు
- ప్రతిపాదనలు సిద్ధం చేసిన ఉద్యానవన శాఖ

ఉద్యానశాఖ ప్రతిపాదనలు

క్లస్టర్లు	06
గ్రామాలు	18
విస్తీర్ణం	1,400 హెక్టార్లు
దిగుబడి	35,700 మెట్రిక్ టన్నులు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: రాష్ట్ర రాజధానికి పొరుగునే ఉండటం, పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో జిల్లా వేగంగా పట్టణీకరణ చెందుతోంది. అంతే వేగంతో నిత్యావసరాలైన పాలు, కూరగాయలు తదితరాలకు కూడా డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా సంగారెడ్డి, పటాన్‌చెరు వంటి పట్టణ ప్రాంతాల్లో తాజా కూరగాయలకు విపరీతమైన గిరాకీ ఉంది. అయితే పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం, దిగుబడి లేదు. దీంతో జిల్లా అవసరాల కోసం పొరుగు జిల్లాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.

జిల్లాలో కూరగాయల సాగు కొన్ని ప్రాంతాలకే పరిమితం అయ్యింది. ఇక్కడ ప్రధానంగా టమాట, ఉల్లి, ఆలు, క్యాబేజీ, బెండ, కాకర, ఆనప(సొరకాయ), వంకాయ వంటి కూరగాయ పంటలు సాగవుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం గుమ్మడిదల, జిన్నారం, కంది, కొండాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో మాత్రమే ప్రధానంగా కూరగాయ పంటలు సాగవుతున్నాయి. రైతులు సంగారెడ్డి, సదాశివపేట, కూకట్‌పల్లి రైతు బజార్లతో పాటు సదాశివపేట, శంకర్‌పల్లి మార్కెట్లకు తరలించి హోల్‌సేల్‌గా విక్రయిస్తున్నారు. ఉద్యానవన శాఖ లెక్కల - మిగతా 2లో ▸


సేవల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్

ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ మాణిక్య రాజ్ కణ్ణన్

సంగారెడ్డి టౌన్: ఆస్పత్రిని, పరిసరాలను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా కేంద్ర ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని పోస్ట్ మెంటల్ వార్డులో రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ కిట్లు సకాలంలో అందుతున్నాయా? లేదా? అని వారిని అడిగారు. పారిశుద్ధ్య విభాగంలో షిఫ్టుల వారిగా ఎంత మంది పని చేస్తున్నారని సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ కేర్ ప్రొవైడర్ సరిగ్గా లేదని, వారి సంఖ్యను పెంచి సేవలు అందించాలని - మిగతా 2లో ▸

సింగూరు జలాలు విడుదల

- విడుదల చేసిన అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్
- 40వేల ఎకరాల ఆయకట్టుకు నీరు
- నీటిని వృథాచేయొద్దని రైతులకు సూచన

వివరాలు 6లో ▸


సింగూరు నీటిని విడుదల చేస్తున్న బాబూమోహన్

రైతు నేస్తం వివరాలు 8-9లో ▸



అక్రమార్కులకు చెల్లు గ్రేడింగ్‌తో మేలు

- ఇంటర్‌లో మార్కుల విధానానికి సెలవు
- ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానం
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు,తల్లిదండ్రులు

కొండాపూర్(సంగారెడ్డి): ఇంటర్మీడియట్ విద్యార్థుల ఒత్తిడికి ఇక ఉపశమనం దొరకనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ బోర్డు, పరీక్షా విధానం మార్పుపై దృష్టి సారించింది. ఈ ఏడాది నుంచి మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ విధానం అమలు - మిగతా 2లో ▸

నేడు నిజాంసాగర్, ఘనాపూర్‌కు నీటి విడుదల

పుల్‌కల్(అందోల్): సింగూర్ ప్రాజెక్టు నుంచి గురువారం దిగువకు నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ ఈఈ రాములు తెలిపారు. బుధవారం ప్రాజెక్టు ఎడుమకాల్వ ద్వారా నీటిని విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో మట్లాడారు. నిజాంసాగర్, ఘనపూర్ అయా కట్టు కింద పంటల సాగుకు నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయడం జరుగుతుదంన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 15 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. రైతులు సాధ్యమైనంత మేరకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని, వృథా చేయవద్దని సూచించారు.

'ఎర్రోళ్ల' ఎన్నికపై హర్షం


శ్రీనివాస్‌ను కలిసిన మహ్మద్ హుస్సేన్

సంగారెడ్డి జోన్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎన్నిక పట్ల తెలంగాణ జాగృతి యువత సంగారెడ్డి అధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా కేంద్రంలో మలిదశ ఉద్యమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి


ఫీడర్ చానల్ పనులను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని గోపులారం గ్రామంలో రూ.55 లక్షలతో నిర్మిస్తున్న ఫీడర్‌చానల్ కాల్వ పనులు నాసిరకంగా ఉన్నాయని, నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. గోపులారంలో నిర్మిస్తున్న ఫీడర్ చానల్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వ పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. కాల్వలో ఎక్కడి నీళ్లు అక్కడే నిలిచిపోతున్నాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. పనులు సక్రమంగా జరగనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు నాయకులు జయరాజ్, రాజయ్య, మహిపాల్‌రెడ్డి, భూషణం తదితరులు పాల్గొన్నారు.

అయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మునిపల్లి(అందోల్): జనవరి 7న నిర్వహించే అయుత ధర్మ దీక్ష కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు రాములు ఆవిష్కరించారు. బుధవారం మండలంలోని ఖమ్మంపల్లి పాఠశాలలో ఈ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్రోద్దీన్‌తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేడింగ్‌తో మేలు

మార్కులు	గ్రేడ్	పాయింట్లు
91-100	ఎ1	10
81-90	ఎ2	9.0
71-80	బి1	8.0
61-70	బి2	7.0
51-60	సి1	6.0
41-50	సి2	5.0
35-40	డి1	4.0

0-34 మార్కులు వస్తే ఫెయిల్ అయినట్లుగా ప్రకటిస్తారు.

▶మొదటిపేజీ తరువాయి

అవుతుండటంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలు గ్రేడింగ్ విధానంలోనే విడుదల కానున్నాయి. ఉన్నత విద్యకు ప్రధాన ద్వారం లాంటి ఇంటర్మీడియేట్ కోర్సు కొన్నేళ్లుగా విద్యార్థుల పాలిట నరకంగా మారింది. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఇంటర్మీడియట్ విద్య, కార్పొరేట్ విద్యా సంస్థల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. దోపిడీనే పనిగా పెట్టుకున్న పలు ప్రైవేట్ కళాశాలలు మార్కులు, ర్యాంకుల పేరిట విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. రెగ్యులర్ తరగతులతో పాటు ఉద యం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్, రోజువారి టెస్ట్‌లతో వి ద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెరిగిపోతోంది. దీంతో ఒ త్తిడి తట్టుకోలేక చ నిపోయిన విద్యార్థులు చాలా మం ది ఉన్నారు.

> ఇంటర్మీడియట్ బోర్డు ఈ విద్యా సంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తుంది. దీంతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తగుతుంది.
>
> 
>
> **స్వేచ్ఛగా పరీక్ష..**
>
> విద్యార్థులు మార్కులు ఎక్కువగా సాధించాలనే తపన లేకుండా స్వేచ్ఛగా పరీక్షలను రాసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు గ్రేడింగ్ విధానం చాలా ఉపయోగపడుతుంది. ఈ సంవత్సరం ప్రథమ సంవత్సరం ఫలితాలు మాత్రమే ఈ గ్రేడింగ్ విధానంలో వెలువడుతాయి.
>
> – కిషన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

గ్రేడ్‌లతో ప్రయోజనాలు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ తదితర కళాశాలలు అన్నీ కలిపి 95 వరకు ఉన్నాయి. వీటిలో 27 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మొదటి సంవత్సరం నుంచి జీపీఏ ద్వారా విద్యార్థులకు మార్కులు తెలుసుకునే అవకాశం లేకుండా గ్రేడింగ్ విధానం ఇవ్వనున్నారు. గ్రేడ్ విధానం అమలు చేస్తే విద్యార్థులపై మార్కుల ఒత్తిడి తగ్గుతుంది. మార్కులు తక్కువగా వచ్చాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కుంగిపోయే అవకాశం తగ్గుతుంది. విద్యార్థుల్లో పోటీతత్వం ఎక్కువగా ఉన్నందున ఒక్క మార్కు తక్కువగా వచ్చినా తీవ్ర నిరాశ చెందుతున్నారు. గ్రేడింగ్ విధానం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి ఉండదు. మార్కుల్లో కొద్దిపాటి వ్యత్యాసం ఉన్నా అందరూ ఒకే గ్రేడ్‌లోకి వస్తారు. గ్రేడింగ్ విధానం వల్ల విద్యార్థుల ప్రతిభకు మంచి అవకాశాలు లభిస్తాయి. పదో తరగతి పరీక్షల్లో మాదిరిగా ఎ1, ఎ2, బి1, బి2, సి1, సి2, డి1ల రూపంలో విద్యార్థులకు గ్రేడ్‌లను ఇవ్వనున్నారు.

ఉన్నత విద్యకు ఆటంకాలు

ఇంటర్ వరకు గ్రేడ్లతో ఇబ్బందులు లేకపోయినప్పటికీ మెడిసిన్, ఇంజినీరింగ్‌లో ఇంటర్ మార్కులతోనే వెయిటేజీ ఇస్తారు. ఈ గ్రేడింగ్ విధానం వల్ల ఒకే గ్రేడ్ సాధించిన విద్యార్థులందరికీ ఒకే విధంగా వెయిటేజీ ఇవ్వాల్సి వస్తుంది. దీంతో ఇంటర్‌లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉందన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఇంటర్‌లో మార్కులు తక్కువగా వచ్చినా ఇంప్రూవ్‌మెంట్ రాసుకునే అవకాశం ఉండేది. గ్రేడింగ్ విధానం అమలు కావడంతో ఇంప్రూవ్‌మెంట్ రాసుకునేందుకు విద్యార్థులు ముందుకు రాకపోవచ్చు.

ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలి

▶మొదటిపేజీ తరువాయి

సూచించారు. ప్రతి ఐదు బెడ్‌లకు ఒకరి చొప్పున ఉండేలా చూడాలన్నారు. పేషెంట్‌లతో పాటు వచ్చే అటెండెంట్స్‌కు వీలుగా ఉండేలా సీటింగ్ అరెంజ్‌మెంట్ చేయాలని ఆదేశించారు. పాత భవనంలో అటెండెంట్స్ వేచి ఉండేందుకు వీలుగా వెయిటింగ్ హాల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్డియాలజీ విభాగం నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆసుపత్రి ఆధునీకరణ పనులు జనవరి 26 నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్‌లను ఆదేశించారు. ఆసుపత్రిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో ఆయన వెంట ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రి, ఆర్‌ఎంఒ సంగారెడ్డి, జిల్లా క్వాలిటీ మేనేజర్ రవి తదితరులు ఉన్నారు.


వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ నియమకంపై హర్షం

సంగారెడ్డి జోన్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా సుంకపాక దేవయ్య, బోయిల్ల విద్యాసాగర్, కురుసం నీలాదేవి, రాంబాల్ నాయక్, చిలకమర్రి నర్సింహాలను నియమించడం పట్ల హోలియదాసరి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారించడంతో పాటు వివిధ అంశాలను అధ్యాయనం చేసి న్యాయం చేయాలని కోరారు. కమిటీని నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'కొర'గాయలు

▶మొదటిపేజీ తరువాయి

ప్రకారం ప్రతీ వ్యక్తికి రోజుకు సగటున 300 గ్రాముల కూరగాయలు, 25 గ్రాముల ఉల్లి అవసరం ఉంటుంది. జనాభా లెక్కల ప్రకారం చూస్తే సంగారెడ్డి మున్సిపాలిటీతో పాటు జీహెచ్‌ఎంసీలో అంతర్భాగంగా ఉన్న పటాన్‌చెరు ప్రాంతానికి ఏటా 10.90లక్షల మెట్రిక్ టన్నుల కూరగాయలు, 9.07 లక్షల మెట్రిక్ టన్నుల ఉల్లి అవసరం. వినియోగపరంగా చూస్తే జిల్లాలో ప్రధాన టమాట, ఆలు, బెండ, ఆకు కూరగాయలు అగ్రస్థానంలో ఉన్నాయి. అయితే ఉల్లి మినహా మిగతా కూరగాయల సాగు విస్తీర్ణం, దిగుబడి డిమాండుకు అనుగుణంగా లేదు. పట్టణ ప్రాంతాల్లో కూరగాయల డిమాండుకు అనుగుణంగా లేకపోవడంతో పొరుగునే ఉన్న రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ప్రాంతం నుంచి మిరప, పొట్ల, క్యారట్, వికారాబాద్ జిల్లా నుంచి టమాట, ఉల్లి, బెండ, వంకాయ, బీన్స్ వంటి రకరకాల కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు.


గుమ్మడిదల మండల కేంద్రంలో సాగులో ఉన్న క్యాబేజీ

ప్రత్యేక క్లస్టర్లు ఫలితమిచ్చేనా..?

వినియోగదారులకు తాజా కూరగాయలు అందించడంతో పాటు, రైతులకు మేలు చేసేందుకు ఉద్యానవన శాఖ పట్టణాలకు సమీప ప్రాంతాల్లో కూరగాయల క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోంది. క్లస్టర్ల ఏర్పాటు ద్వారా డిమాండుకు అనుగుణంగా కూరగాయల రకం, ధరలు, అన్ని కాలాల్లో అందుబాటులో ఉండటం, కూరగాయల కొరతను అధిగమించడం తదితర లక్ష్యాలను ఏకకాలంలో సాధించవచ్చని భావిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో గుమ్మడిదల, జిన్నారం, పటాన్‌చెరు, కంది, కొండాపూర్ మండలాల్లో కూరగాయల సాగుకు అనువైన గ్రామాలను గుర్తించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 4,705 యూనిట్లకు రూ.10.32 కోట్లు ప్రోత్సాహకంగా అందనుంది. ఒక్కో యూనిట్ వంద మెట్రిక్ టన్నుల కూరగాయల దిగుబడి సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

> **ప్రభుత్వానికి ప్రతిపాదనలు**
>
> 
>
> జిల్లాలో కూరగాయల డిమాండ్‌కు అనుగుణంగా సాగు విస్తీర్ణం లేదు. పట్టణ ప్రాంతాల్లో 70,384 మెట్రిక్ టన్నుల కూరగాయల లోటు ఉన్నట్లు గుర్తించాం. పట్టణాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు క్లస్టర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఉద్యానవన శాఖ కమిషనరేట్‌కు సమర్పించాం. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే యూనిట్లను ఎంపిక చేసి సాగు విస్తీర్ణం, దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటాం. – సోమేశ్వర్‌రావు, ఏడీ, ఉద్యానవనశాఖ

వాల్టాకు తూట్లు



రెడ్డిపల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కనే తరలించేందుకు సిద్ధంగా ఉంచిన కలప దుంగలు

- యథేచ్ఛగా కలప అక్రమ వ్యాపారం
- పట్టించుకోని రెవెన్యూ, అటవీ అధికారులు
- తరిగిపోతున్న ప్రకృతి సంపద

పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఓ వైపు ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతుంటే... మరో వైపు కలప అక్రమ వ్యాపారులు యథేచ్ఛగా చెట్లను నరికివేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. వాల్టా చట్టం అక్రమార్కులకు చుట్టంగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ వృక్షాలను నరుకుతున్నారు. గ్రామాల్లో భారీ వృక్షాలు కనుమరుగవుతున్నా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. కలపను అక్రమంగా తరలిస్తున్నారని ఫారెస్ట్ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇస్తే వారి జేబులు నింపేసుకుంటున్నారనే తప్ప వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదు. లారీల్లో కలప రవాణా చేసేందుకు సిద్ధంగా ఉందని చెబితే అక్కడికి చేరుకున్న ఫారెస్టు అధికారులు మామూళ్లు తీసుకుని వెళ్లిపోతున్న సంఘటనలు కోకొల్లలు.

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం మండలంలో కలప అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని రెడ్డిపల్లి, వెంకట్‌రావ్‌పేట, గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వెర గ్రామాల్లో అక్రమార్కులు చెట్లను నరికి పట్టపగలే లారీల్లో తరలిస్తున్నారు. హైదరాబాద్, పెద్దశంకరంపేట, రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన వ్యాపారులు స్థానిక ఫారెస్ట్ అధికారులను మేనేజ్ చేసుకుంటూ యథేచ్ఛగా తమ పని కానిచ్చేస్తున్నారు. జిల్లా ఫారెస్టు అధికారులు మాత్రం కలప అక్రమ వ్యాపారాన్ని చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాల్టా చట్టం ప్రయోగించి వాహనాలను సీజ్ చేస్తామని చెబుతున్నా... ఎక్కడా అమలు కావడం లేదు. చెట్లను నరికిన కలప దుంగలను రోడ్డు పక్కనే తరలించేందుకు సిద్ధంగా ఉంచినా అధికారులు మాత్రం వాటి జోలికి పోకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతుల పంట పొలాల్లోని చెట్లను నరుక్కోవాలంటే రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలి. చెట్లను కొట్టాలంటే కొంత రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరుకుతూ కట్టెకోత మిషన్లకు, హైదరాబాద్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిత్యం 10 లారీల వరకు కలప రవాణా కొనసాగుతోంది.

అక్రమంగా నిల్వ

అల్లాదుర్గం మండలంలోని కట్టెకోత మిషన్ల యజమానులు కలప వ్యాపారం చేపడుతున్నారు. అనుమతులు లేకున్నా చెట్లను నరుకుతూ భారీ ఎత్తున కొత మిషన్లలో నిల్వ ఉంచుతున్నా... వీరిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫారెస్టు అధికారులు ఒక్కో లారీకి రూ.రెండు వేలు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అక్కమార్కులు తమ పలుకుబడిని ఉపయోగించి వ్యాపారం యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో రాత్రిపూట కలపను లారీల్లో భారీ ఎత్తున తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమతులు ఇవ్వలేదు

కలప రవాణాకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కలప అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేస్తాం. వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కట్టెకోత మిషన్ల ద్వారా రైతులకు సంబంధించిన పనిముట్లు, వంట చెరుకుగా వినియోగించుకోవచ్చు. అనుమతిలేకుండా కలపను రవాణా చేస్తే చర్యలు తప్పవు. కలప అక్రమ వ్యాపారాన్ని అరికడతాం.

– వెంకట్‌రామయ్యను, పెద్దశంకరంపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

రోడ్డు ప్రమాదం.. ఐదుగురికి గాయాలు

- కారు ఢీకొని వృద్ధురాలికి..
- రెండు బస్సులు ఢీకొని ముగ్గురికి..
- కారు అదుపుతప్పి ఏఎస్‌ఐకి గాయాలు

పటాన్‌చెరు టౌన్: వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలైన సంఘటనలు సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు పట్టణంలోని లక్కదొడ్డి కాలనీకి చెందిన కమ్మరి భారతమ్మ(68) ఎస్‌బీఐ బ్యాంకుకు పెన్షన్ కోసం వెళ్లింది. డబ్బు తీసుకున్న అనంతరం రోడ్డు దాటుతోంది. పటాన్‌చెరు వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే కారు రోడ్డు దాటుతున్న కమ్మరి భారతమ్మను ఢీకొంది. దీంతో ఆమె ఎడమ కాలు విరిగి తీవ్రగాయమైంది. టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు మహేష్ పాటిల్ పోలీసులకు సమాచారం అందించారు. ఓ ప్రైవేట్ అంబులెన్స్ మాట్లాడించి... రూ.10 వేల సహాయం అందజేసి చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీకి తరలించారు. స్థానికులతు భారతమ్మ కుటుంబ సభ్యులు మహేష్ పాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



పటాన్‌చెరుటౌన్: కాలు విరిగిన వృద్ధురాలి వివరాలు తెలుసుంటున్న మహేష్

చిన్నకోడూరు(సిద్దిపేట): రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని ముగ్గురికి స్వల్ప గాయాలైన సంఘటన మండల పరిధిలోని మందపల్లి రాజీవ్ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్‌కు వస్తోంది. కరీంనగర్ డిపోకు చెందిన డీలక్స్ లగ్జరి హైదరాబాద్‌కు వెళ్తుంది. ఈ క్రమంలో మందపల్లి శివారులో ఓవర్ టెక్ చేసే క్రమంలో రెండు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

నారాయణఖేడ్: రోడ్డు ప్రమాదలో ఏఎస్‌ఐ స్వల్ప గాయాలతో బయట పడిన సంఘటన నారాయణఖేడ్ మండలం అంత్వార్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. రేగోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నారాయణఖేడ్‌కు చెంది నారాయణ తన సొంత కారులో రేగోడ్‌కు వెళ్తున్నారు. అంత్వార్ శివారులో రోడ్డు పైకి ఓ వ్యక్తి అకస్మాత్తుగా రావడంతో అతన్ని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన గల చెట్టును ఢీకొట్టింది. దీంతో కారు ఓ వైపు ధ్వంసమైంది. ప్రమాదంలో ఏఎస్‌ఐ నారాయణ స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. అతన్ని నారాయణఖేడ్ డీఎస్పీ యాదగిరిరాజు పరామర్శించారు.



నారాయణఖేడ్: చెట్టును ఢీకొట్టిన కారు

బైక్ అదుపుతప్పి..ఆసుపత్రి పాలై..


- చికిత్స పొందుతూ వ్యక్తి మృతి
- సింగాయపల్లి, శాకారంలో విషాదం



పోచయ్య(ఫైల్)

వర్గల్(గజ్వేల్): బైక్ మీద వెళ్తూ అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. వర్గల్ దుర్గమ్మ ఆలయం సమీపంలో శనివారం రాత్రి జరిగిన ఘటనతో సింగాయపల్లి, శాకారం గ్రామాల్లో విషాదం అలుముకుంది. గౌరారం ఏఎస్సై దేవీదాస్ కథనం ప్రకారం... సింగాయపల్లికి చెందిన రెడ్డవోయిన పోచయ్య అలియాస్ నర్సింలు (45)కు అనిత, కనకలక్ష్మి భార్యలు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు. వీరంతా కొంత కాలం నుంచి శాకారంలో ఉంటున్నారు. గౌరారం వైన్స్ సమీపంలో చిన్నపాటి టిఫిన్ సెంటర్ నిర్వహించుకుంటున్నారు. శనివారం రాత్రి టీకొట్టు మూసేసి బైక్ మీద వెళ్తూ వర్గల్ సమీపం దుర్గమ్మ ఆలయం ప్రాంతంలో అదుపుతప్పి పోచయ్య కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన పోచయ్యను నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. బుధవారం సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గాంధీ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఇంటిపెద్ద మృతితో ఇద్దరు భార్యలు, పిల్లలు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.

ఫినాయిల్ తాగి వాచ్‌మెన్ మృతి



హీరూసింగ్(ఫైల్)

నారాయణఖేడ్: ఫినాయిల్ తాగి వాచ్‌మెన్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెంకటాపూర్ పంచాయతీ పరిధిలోని కిషన్‌నాయక్ తండాలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నరేందర్ కథనం ప్రకారం... కిషన్‌నాయక్ తండాకు చెందిన హీరూసింగ్(36) నారాయణఖేడ్ మండల పరిషత్ కార్యాలయంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 1వ తేదీన ఉదయం హీరూసింగ్ చాతిలో నొప్పిరావడంతో తండాలోని ఇంటి ఆవరణలో కాలకృత్యాలు తీర్చుకున్నారు. దాహం వేయడంతో పక్కనే గల ఫినాయిల్‌ను మంచినీరుగా భావించి సేవించారు. వాంతులు చేసుకోవడంతో కుటుంబీకులు గుర్తించి నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య హీరీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

అనారోగ్యంతో ఎంసీఓ మృతి



కిషన్‌నాయక్(ఫైల్)

కొండాపూర్(సంగారెడ్డి): కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ కిషన్ నాయక్(38) మంగళవారం రాత్రి మరణించారు. మండల పరిధిలోని దొబ్బకుంట గ్రామానికి చెందిన కిషన్ సాక్షర భారత్ ప్రారంభం నుంచి మండల కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. సంవత్సరం క్రితం ఒకసారి పక్షవాతం వచ్చినప్పటికీ మెరుగైన చికిత్స చేయించుకోవడంతోనే త్వరగా కోలుకున్నారు. ఈ నెల 1న మరోసారి అకస్మాత్తుగా పక్షవాతం రావడంతో సంగారెడ్డిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం కిషన్ మృతి చెందారు. కిషన్ కుటుంబాన్ని ఎంపీపీ విఠల్, మండల సిబ్బంది పెంటయ్య, మహేష్ తదితరులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నారాయణఖేడ్: పట్టణంలోని నెహ్రూనగర్‌లో తృటిలో ప్రమాదం తప్పింది. నారాయణఖేడ్ నుంచి కంగ్టికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను రాసుకుంటూ ముందుకు వెళ్లింది. గమనించిన ఆటోలోని ప్రయాణికులు అరవడంతో డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. బస్సును అలాగే ముందుకు పోనిచ్చిన పక్షంలో ఆటోలోనివారు తీవ్రంగా గాయపడేవారు. నెహ్రూనగర్‌లో రోడ్డు ఇరుకుగా ఉండటం, ఒకే సమయంలో రెండు వాహనాలు వస్తే ఇలా ప్రమాదానికి గురవుతున్నాయి. ఈ ప్రాంతంలో గతంలో పలు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :


గదుల వివరాలు:

ఉచిత గదులు	–	10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ సాధరణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు స్వామివారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామివారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో గురువారం గదుల సమాచారం:
రూ.300 గదులు 58 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 28 ఖాళీగా ఉన్నాయి.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల
విచారణ ఇన్‌చార్జి, ఫోన్:95537 83488.





Padi-Panta

పూత దశే కీలకం

- చివరి దఫా ఎరువులు అప్పుడే వేయాలి
- సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడులు
- మెట్టప్రాంత పంటలకు బిందు సేద్యం ఉత్తమం



హుస్నాబాద్ **రూరల్:** హుస్నాబాద్ మెట్ట ప్రాంతం కావడంతో ఎక్కువ మంది రైతులు ఆరుతడి పంటలు సాగుచేసేందుకు ఆసక్తి చూపిస్తారు. తక్కువ నీటి వినియోగం వల్ల సకాలంలో దిగుబడులు వచ్చే పంటలు సాగు చేస్తుంటారు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో దాదాపు యాసంగిలో 5 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగవుతోంది. చేళ్లల్లో నీటితడులు ఆరకుండా ఉండే మొక్కజొన్న కండెల గింజలు గట్టిబడి బరువు వస్తాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.

పెట్టుబడుల భారం

రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడటం వల్ల పెట్టుబడులు పెరిగి.. దిగుబడి తగ్గుతుండటంతో రైతులు దిగాలుపడుతున్నారు. కాబట్టి పంటలకు ఎరువులు వేసేక్రమంలో ముందుగా వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలి. సేంద్రియ ఎరువులు, పశువుల పేడ ఎక్కువగా వినియోగించడం వల్ల పెట్టుబడుల భారం తగ్గి.. లాభాలు వస్తాయి.

సస్యరక్షణ చర్యలు

నేలలో నత్రజని, పొటాష్ లభ్యతను పరీక్షించుకొని.. మిగితా మోతాదులో రసాయన ఎరువులు వేయాలి. జింకు లోపం ఉన్న నేలలో మూడు పంటలకు ఒకసారి హెక్టార్‌కు 50 కిలో జింక్ సల్ఫేట్ వేసి రసాయన ఎరువులను మోతాదులో వినియోగిస్తే పంటలకు ఉపయోగం. ఎరువుల మోతాదు లోపించడం వల్ల గింజల పరిమాణం తగ్గుతుంది.

పాటించాల్సిన పద్ధతులు

- పూత దశకు ముందే చివరి దఫా వేయాల్సిన ఎరువులను అందించాలి.
- పంట విత్తిన 15–20 రోజుల లోపల కీటకనాశిని వాడితే కాండం తొలుచు పురుగు నశిస్తుంది.
- పంటలో కలుపు తీసి ఎరువులు వేస్తే ప్రయోజనం ఉంటుంది.
- పూతదశకు ముందు ఆకు మాడు తెగులు, పూత దశ నుంచి గింజ గట్టిపడే వరకు కాండం కుళ్లు తెగులు నివారించాలి.
- పూతదశ, గింజ పాలు పోసుకొనే దశ నుంచి గింజ గట్టిపడే వరకు నీటి తడులు అందించాలి.

బిందు సేద్యంతో లాభాలు

మెట్ట ప్రాంత రైతులు నీటి ఎద్దడి నివారణకు బిందు సేద్యం ఎంచుకుంటే సాధారణంగా వచ్చే పంటల దిగుబడుల కంటే 10 నుంచి 15 శాతం అధికంగా పొందవచ్చు. బిందు సేద్యం వల్ల నీరు వృథా కాకుండా.. మొక్కల వద్దకు నీరు చేర్చడం వల్ల నీటి ఎద్దడిని నివారించవచ్చు. పంట చివరి వరకు నీరు అందిచడం వల్ల దిగుబడులు పెరుగుతాయి. అంతేకాకుండా కలుపు నివారణతో పాటు కూలీల భారం తగ్గుతుంది. డ్రిప్ ద్వారా రసాయన ఎరువులు సరఫరా చేయడం వల్ల నేరుగా మొక్కకే చేరి పంటకు ప్రయోజనం చేకూరుతుంది. ఎకరం పంటకు సరిపడే నీటిని.. డ్రిప్ ద్వారా రెండు ఎకరాలకు అందించవచ్చు.

కాండం తొలుచు పురుగు నివారణకు..



గులాబీ కాండం తొలుచు పురుగు నివారణకు 2 మి.లీ. వేప నూనెను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆకు మాడు తెగులు నివారణకు సీల్ట్‌ను నీటిలో కలిపి పిచికారీ చేయాలి. క్రమంతప్పకుండా నీటి తడులు అందిస్తే గింజ పరిమాణం పెరిగి ఎకరాకు 35–40 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. బిందు సేద్యం వల్ల పంట దిగుబడులు 10 నుంచి 15 శాతం పెరిగే అవకాశం ఉంది.

– నాగరాజు, ఏఈఓ



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు





సదాశివపేట రూరల్(సంగారెడ్డి):హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్రీ గాడ్స్ ను ఉపాధి హామీ కార్యాలయ ఆవరణలో ఇలా చెల్లా చెదురుగా పడేశారు.ఒకవైపు గ్రామంలో నాటిన మొక్కలకు రక్షణ కరువై పశువులు తింటూ ఉంటే మరోవైపు ఇలా పడెయ్యడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

వృథాగా నీటి పరీక్ష కిట్లు

- కాల పరిమితి ముగిసిన రసాయనాలు
- తాగునీటి కలుషితంపై చర్యలు శూన్యం
- మినరల్ వాటర్‌ను కొనుగోలు చేస్తున్న ప్రజలు



కాల పరిమితి ముగిసిన నీటి పరీక్ష కిట్ల రసాయనాలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):మండలంలోని నీటి పరీక్షా కిట్లు వృథాగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ జలాన్ని అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటూ మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా కిట్లు పంపిణి చేసింది.ఆ కిట్లతో ఆయా గ్రామాల్లో రక్షిత పథకాల నీటిని పరీక్షించి తాగేందుకు అనువుగా ఉన్నాయో.. లేదో తెలుసుకోవాలి . సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీలకు పంపిణి చేసిన నీటి పరీక్ష కిట్లు మూలకు చేరడంతో పాటుగా వాటి కాలపరిమితి కూడా ముగిసింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందజేయాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ నీటి సరపరా శాఖ ఆధ్వర్యంలో పంచాయతీలకు నీటి నాణ్యత పరీక్ష కిట్లను అందజేశారు.వీటి కోసం ఒక్కోదానికి ప్రభుత్వం రూ2,500 వెచ్చించింది.విలువైన పరీక్ష కిట్లు కాలపరిమితి ముగిసి పంచాయతీలో మూలుగుతున్నా పట్టించుకొనే వారే లేకుండా పోయారు.దీంతో ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో రూ.లక్షలు ఖర్చు చేసి పంపిణీ చేసినా ఫలితం లేకుండా పోతోంది.పంచాయతీల పర్యవేక్షణలో ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు, పంచాయతీ సిబ్బంది నీటి పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పట్టించుకునేవారే కరువయ్యారు. నిబంధనల ప్రకారం ప్రజలకు అం దించే తాగునీటిని పం చాయతీ సిబ్బంది వారానికి పరీక్షలు జరి పించాలి.ఒక్క చిన్న సీసాలో నీళ్ల తీసుకోని24 30గంటల వరకు నీటి పరీక్ష కిట్లతో పరిశీలించాలి.సీసాలో ఉన్న నీళ్ల నలుపు రంగులోకి మారితే అందులో బ్యాక్టీరియా ఉన్నట్లు నిర్ధారించుకోవాలి.రెండో సారి సీసాలో నీళ్ల తీసుకోని పరిశీలించినప్పుడు నల్ల రంగులోకి మారితే వెంటనే ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉన్న ఎక్కడా అమలు కావడం లేదు.దీంతో గ్రామాల్లో సరఫరా చేసే తాగునీటి వల్ల ప్రజలు అస్వస్థతకు గురై జేబులను గుల్ల చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో గ్రామాల ప్రజలు ఎక్కువగా ప్రైవేట్ ప్లాంట్ల ద్వారా శుద్ధ జలాన్ని కొనుగోలు చేసి తాగుతున్నారు.దింతో గ్రామాల్లో అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా నీటి శుద్ధి కేంద్రాలు వెలుస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శుద్ధ జలాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తవి సరఫరా చేస్తాం

గ్రామ పంచాయతీలకు సరఫరా చేసిన నీటి పరీక్ష కిట్ల రసాయనాల కాలపరిమితి ముగిసితే మళ్లీ కొత్త వాటిని సరఫరా చేస్తాం.గ్రామాల్లో సరఫరా అయ్యే నీటిని ప్రజలు అవసరాలకే వాడుకుంటున్నారు.తాగడానికి మినరల్ వాటర్ ఉపయోగిస్తున్నారు.నీటి పరీక్ష కిట్లు వాడాలి,వాడొచ్చు, వాడుతున్నాం అంటూ ఈవోపేఆర్డీ సమాధానం ఇచ్చారు.

–సుజాత నాయక్,ఈవోపీఆర్డీ

న్యూస్ బాక్స్

సన్నిధానానికి తరలిన స్వాములు



సంగారెడ్డి టౌన్: అయ్యప్ప సన్నిధానానికి పట్టణ అయ్యప్ప స్వాములు బయలుదేరి వెళ్లారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీశైలం గురుస్వామి పర్యవేక్షణలో స్వాములు ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమలకు తరలివెళ్లారు. ఇరుముడి ధరించిన వారిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలన అధికారి ప్రసాద్, వీర్‌కుమార్ స్వామి, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు శ్రీశైలంగౌడ్, గురుస్వామి, సాగర్, తదితరులు ఉన్నారు.

హాస్టల్‌ను సందర్శించిన గిరిజన సంక్షేమాధికారి



హత్నూర(సంగారెడ్డి): మండలంలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమాధికారిణి మాణెమ్మ బుధవారం రాత్రి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు బెడ్‌షీట్‌లు,ఉన్ని బ్లాంకెట్లలను అందజేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

గ్రామజ్యోతిపై అవగాహన

హత్నూర(సంగారెడ్డి):గ్రామంలో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకునేల చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులకు అధికారులు సూచించారు. బుధవారం హత్నూర గ్రామ పంచాయతీలో గ్రామ జ్యోతి కార్యక్రమంపై పంచాయితీ పాలక మండలికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ చందర్‌నాయక్ మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ప్రతి కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. సర్పంచ్ జయశ్రీశివ శంకర్‌రావు, కార్యదర్శి మాణిక్యం, గ్రామాక్యసంఘం అధ్యక్షురాలు జనాబాయి, వీఓఏలు లక్ష్మయ్య, కవిత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో సర్కార్ విఫలం



మన్‌సాన్‌పల్లిలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి):ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి అన్నారు. మండల పరిధిలోని గంగారం, మాందాపూర్, మన్‌సాన్‌పల్లి, మాచెపల్లి గ్రామాల్లో బుధవారం టీమాస్ సభ్యులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి మూడేళ్ల గడుస్తున్నా గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచాయన్నారు. గ్రామాలు అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు అందాల్సిన పథకాలు ఏవి కూడా అందడం లేదన్నారు. రైతులకు రుణామాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఖమ్మంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే రైతులకు బేడీలు వేసిన చరిత్ర టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సామాజిక తెలంగాణ కోసం ప్రజలతో మమేకమై ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో టీమాస్ మండల కన్వీనర్ రాంచందర్, నర్సింహారెడ్డి, బాబురావు, రాజయ్య, మొగులయ్య, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

విద్యుత్ వైర్లు సరిచేయాలి



సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను సంబంధిత అధికారులు వెంటనే సరిచేయాలి. విద్యుత్ వైర్ తెగిపడిన విద్యుత్ ఆధికారులు సరిచేయకపోవడంతోనే వెంకటాపూర్‌కి చెందిన రైతు మరణించాడు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరిచేయాలి.

–బక్కన్న, ఆత్మకూర్

విమర్శించేవారు ఇప్పుడైనా నవ్వండి

ఎమ్మెల్యే బాబూమోహన్


నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు తదితరులు

పుల్‌కల్(పుల్‌కల్): విమర్శించేవారు సింగూర్ ఎడమ కాల్వలో పారుతున్న నీటిని చూసైనా నవ్వుతూ ఆనందించాలని ఎమ్మెల్యే బాబూమోహన్ అన్నారు. బుధవారం సింగూర్ ఎడమ కాల్వల ద్వారా అందోల్, పుల్‌కల్ మండల పరిధిలోని 40 వేల ఎకరాలకు సాగు నీటిని విడుదల చేశారు. ముందుగా ఎత్తిపోతల కేంద్రం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లిఫ్ట్ ద్వారా పారుతున్న నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ శ్రీరాంసాగర్‌కు నీటిని విడుదల చేస్తే ఈ ప్రాంతానికి ఏదో అన్యాయం జరిగిందని ధర్నాలు, పొంతనలేని ఆరోపణలు చేసిన నాయకులు నియోజకవర్గానికి ఇస్తున్న నీటిని చూసైనా ఆనందిచాలన్నారు. రైతులు నీటిని వృథా చేయొవద్దని సూచించారు. సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘణపురం, నిజాంసాగర్‌కు మాత్రమే నీటిని ఇవ్వాలనే జీఓ ఉందని, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు చొరవతో 40 వేల ఎకరాలకు రెండు టీఎంసీల నీటిని ఇవ్వడానికి జీఓ ఇప్పించారని అన్నారు. అనంతరం సింగూర్ ప్రధాన కాల్వను ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ రాములు, డిప్యూటీ ఈఈ బాలగణేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్, సీడీసీ డైరెక్టర్ జయపాల్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగభూషణం, కమ్రొద్దీన్, ఏసప్ప, నాయకులు వీరారెడ్డి, మంతూర గోపాల్, దర్శన్‌రెడ్డి, కనుకరెడ్డి, పల్లె సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం పనులను సర్పంచ్ మల్లీశ్వరీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. వెండికోల్, వెంకటకిష్టాపూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం పనులను సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, లావణ్యతో కలిసి ప్రారంభించారు. అదనంగా రోడ్లు, భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఇస్తే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు

సావిత్రీబాయి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్: సావిత్రీబాయి పూలె స్ఫూర్తితో అందరూ చదువుకుని ముందుకెళ్లాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సావిత్రీబాయి పూలె జయంతిని పురస్కరించుకొని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉత్సవాలు నిర్వహించారు. సంగారెడ్డిలోని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ సర్కిల్ ఆఫీస్ కాంపౌడ్ వద్ద గల మహాత్మాజ్యోతిబా పూలె సావిత్రీబాయి పూలె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. సంఘం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ తాను చదువు నేర్చుకున్న కొద్దికాలంలోనే 48 బాలికల పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన సావిత్రీబాయి పూలెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం రీజినల్ సెక్రెటరీ సిద్దిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్ (1104), టెక్నికల్ డీఈ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు చిల్వేరి ప్రభాకర్, నాని, రాజేందర్‌నాయక్ తదతరులు పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


సుధకు నియామకపత్రం అందజేస్తున్న తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డి

సంగారెడ్డి టౌన్: 2019లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి జోస్యం చెప్పారు. బుధవారం సంగారెడ్డిలోని టీపీసీసీ అధికార ప్రతినిధి జయప్రకాశ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పటాన్‌చెరు డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త కాట సుధకు పటాన్‌చెరు డివిజన్ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమిస్తూ తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాట సుధ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసే దిశగా కృషి చేస్తానన్నారు.

అండగా ఉంటా... అధైర్యపడొద్దు

- ‘సాక్షి’కథనానికి స్పందించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి
- రూ.లక్ష ఆర్థికసాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న జగ్గారెడ్డి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): అండగా ఉంటా... అధైర్య పడొద్దు అంటూ బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. పాపం జనాబాయి.. ఆ కుటుంబం పరిస్థితి వర్ణనాతీతం. ‘కబళించిన కరెంట్ వైర్లు.. కుటుంబంలోని మగవారంతా ప్రమాదవశాత్తు మృత్యువాత, నాడు భర్త, పెద్ద కుమారుడి దుర్మరణం, తాజాగా ఇంటి పెద్దదిక్కు చిన్న కుమారుడి మృతి’ అనే కథనం ‘సాక్షి’లో బుధవారం ప్రచురితమైంది. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు కూరగాయల నర్సింలు(33) సోమవారం సాయంత్రం నిజాంపూర్ రోడ్డు వైపు బైకుపై వెళ్తుండగా తెగిపడిన 11కేవీ విద్యుత్ వైర్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. దింతో వార్తను చదివి చలించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బుధవారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ సంగమేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు గడీల రాంరెడ్డి, పబ్బతి లక్ష్మారెడ్డి, మగ్దుమ్ పటేల్‌తో కలిసి మృతుడి భార్య జ్యోతి, వారి పిల్లలను, తల్లి జనాబాయిని పరామర్శించారు. దింతో తీవ్ర ఉద్వేగానికి లోనైనా వారు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కుమారుడ్ని, భర్తను కోల్పోయాం. ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ప్రాధేయపడ్డారు.

ఆర్థిక సహాయం

వెంటనే స్పందించిన జగ్గారెడ్డి ఆయన వంతు సహాయంగా రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం అధికారంలో లేము అధికారంలోకి రాగానే కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించేలా చూస్తానని ఆయన బరోసా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కుమారుడు మృతి చెందాడని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్, నాయకులు మద్దికుంట శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, ప్రసాద్, పోచారం వెంకటేశం, కృష్ణ తదితరులున్నారు.

బహుభార్యత్వం నిర్మూలనకు సావిత్రీబాయి కృషి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న సాయిలు

సదాశివపేట(సంగారెడ్డి): సతీ సహగమనం, బహుభార్యత్వం నిర్మూలనకు సావిత్రీబాయి పూలే కృషి చేశారని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు పేర్కొన్నారు. పట్టణంలోని న్యూగవర్నమెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించి ఆధికారికంగా నిర్వహించాలని డిమాం చేశారు. టీమాస్ పట్టణ నాయకుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం నాయకురాలు సంతోషికుమార్, టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కేశవరావు, శ్యామ్ ప్రసాద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, బలరాం, మహిళా ఉపాధ్యాయులు వినయకుమారి, శ్రీదేవి, మమత, ఆప్షాజబీన్, అయేషా, ఆషా, సోనా, తైసిన్‌ఫాతిమా, కళావతి, స్వర్ణ, సుజాత పాల్గొన్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.


ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్ల పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.





డీడీఎస్-కేవీకేల ఆధ్వర్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగిస్తున్న అధికారులు


- వ్యవ'సాయం'లో డీడీఎస్-కేవీకే
- ఉద్యానవన.. సేంద్రియ విధానం..
- భూసార పరిరక్షణపై నిరంతరం రైతులకు శిక్షణ
- ఎలాంటి విత్తనాలు వినియోగించాలి..
- ఏయే రకాలతో ఏ మేరకు దిగుబడి సాధించవచ్చో అవగాహన
- శాస్త్రీయ సలహా మండలి సమావేశాలతో ప్రణాళికలు

రైతు నేస్తం

జహీరాబాద్: పలు విత్తన పరిశోధనా కేంద్రాలు నుంచి వచ్చే విత్తనాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించే దిశలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ-కృషి విజ్ఞాన కేంద్రం(డీడీఎస్-కేవీకే) కృషి చేస్తోంది. జహీరాబాద్ మండలం దిడిగి గ్రామంలో 1991 సంవత్సరంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నిరంతరంగా రైతులకు వ్యవసాయం, విత్తనాలను ఉపయోగించే విధానం, సేంద్రియ వ్యవసాయంలో అనుసరించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇస్తోంది. గ్రామాలకు వెళ్లి పలు పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తోంది. ప్రతి ఏటా చేయాల్సిన కార్యక్రమాలపై ప్రణాళికలను రూపొందించి దానికి అనుగుణంగా కార్యాచరణ చేపడుతోంది. శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించి ప్రణాళికలు తయారు చేస్తోంది. వ్యవసాయ పరిశోధన సంస్థ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలతో సమావేశాలు నిర్వహించి ఎలాంటి కార్యాచరణ తీసుకోవాలనే దానిపై చర్చిస్తుంది. ప్రతీ ఏటా రెండు మార్లు రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశాల్లో యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి అమలు పరుస్తోంది. సమావేశాల్లో యూనివర్సిటీ ప్రధాన శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొని కేవీకేలు చేయాల్సిన పనుల గురించి చర్చించి, దానికి అనుగుణంగా కార్యక్రమాలను తీసుకుంటారు.

రైతులకు అవగాహన కార్యక్రమాలు

వ్యవసాయంలో చేయాల్సిన పనుల గురించి రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. వ్యవసాయం, ఉద్యానవన, సేంద్రియ విధానం, భూ సార పరిరక్షణలకు సంబంధించి శిక్షణ ఇస్తారు. ఒక్కో విభాగానికి ఒక శాస్త్రవేత్తను నియమించి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆహార ధాన్యాల సాగుకు సంబంధించి శాస్త్రవేత్త శైలజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను తీసుకుంటోంది. ముఖ్యంగా ఖరీఫ్, రబీ పంటలకు ఎలాంటి విత్తనాలు వినియోగించాలి? ఏయే రకాలను వినియోగించడం ద్వారా ఏ మేరకు దిగుబడులను సాధించవచ్చనే దానిపై రైతులకు అవగాహన కల్పించి విత్తనాలను సాగు చేయిస్తోంది. శనగ, కంది, మినుము, పెసర రకాల్లో మంచి దిగుబడులు వచ్చే రకాల గురించి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతులకు సూచనలను ఇస్తోంది. కందిలో చిగుర్లను కత్తిరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఏ మేరకు దిగుబడులను పెంచుకోవచ్చనేది క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి రైతులకు వివరిస్తోంది. మినుము, పెసర పంటల దిగుబడులను కూడా ఏమేరకు పెంచుకోవచ్చనే దానిపై రైతుల వద్దకు తీసుకెళుతోంది. కూరగాయల సాగుకు సంబంధించి శాస్త్రవేత్త కె.గాయత్రి రైతులను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహిస్తోంది. రైతులు మిరప, టమాటో, వంకాయ, మునగ నారును ఏ విధంగా తయారు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించి పంట సాగును ప్రోత్సహిస్తోంది. అంతేగాకుండా పంటలకు తెగుళ్లు సోకకుండా ఎలాంటి చర్యలు అనుసరించాలనే దానిపై సైతం సూచన చేస్తున్నారు. ముఖ్యంగా రసాయన మందులకు బదులు సేంద్రియ విధానంపై అవగాహన కల్పిస్తోంది. కషాయాలను తయారు చేసుకుని, వినియోగించే పద్ధతులను విస్తృతం చేస్తోంది. చీడపీడల నివారణకు అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, శొంటి పాలు, వేప నూనె, వేప పిండి ఉపయోగాల గురించి ప్రచారం చేస్తోంది. భూసారాన్ని కాపాడుకునేందుకు రైతులు అనురించాల్సిన విధానాల గురించి ఎప్పటికప్పుడు సలహాలను ఇస్తోంది. ఇందుకోసం ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు, పచ్చి రొట్ట ఎరువులను ఉపయోగించాలనే దానిపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తోంది. విత్తన శుద్ధి వల్ల ఉపయోగం, తేనెటీగల పెంపకంతో వచ్చే ఉపయోగాల గురించి రైతాంగానికి అవగాహన కల్పిస్తోంది. ఇదిలా ఉంటే భూసార పరీక్షల గురించి కూడా రైతులకు అవగాహన కల్పిస్తోంది. ప్రతీ గ్రామానికి వెళ్లి భూసార నిపుణులు భూసార పరీక్షలను నిర్వహించి ఫలితాల గురించిన పత్రాలను రైతాంగానికి అందిస్తోంది. 25 సంవత్సరాలుగా జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్-కేవీకేలు విస్తృత సేవలను అందిస్తోంది.




జహీరాబాద్‌లోని కేవీకే భవనం

ఖాళీగా ప్రధాన పోస్టు

జహీరాబాద్‌లోని డీడీఎస్-కేవీకేలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోస్టు మూడు సంవత్సరాలుగా ఖాళీగానే ఉంది. దీంతో ఇన్‌చార్జితోనే కాలం గడుస్తోంది. పోస్టులో చేరేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఉన్న వారితోనే కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం హార్టికల్చర్ నిపుణులుగా కరిపె గాయత్రి, విషయ పరిజ్ఞాన నిపుణులుగా జి.భార్గవి, సస్యరక్షణ నిపుణులుగా శైలజ, వ్యవసాయ విస్తరణ విభాగం నిపుణులుగా రాకేష్, యోగేశ్వర్‌లు కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

బతికిస్తున్న మల్లన్న

బతుకు చిత్రం




కొమురెల్లి మల్లన్న భక్తులకు కొంగుబంగారమే కాదు.. వ్యాపారులకూ జీవితాలను ప్రసాదిస్తున్నాడు. మల్లన్న క్షేత్రంలో వందల మంది రకరకాల వ్యాపారాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. చుట్టూ 30 గ్రామాలవాసులు ప్రత్యక్షంగా, పరోక్షంగా మల్లన్నపై ఆధారపడి జీవిస్తున్నారు. విస్తర్ల నుంచి బోనాల కుండలు, స్వీట్లు, గాజులు, ఫొటోలు అమ్ముకోవడంలాంటి పలు వ్యాపారాలతో భక్తులకు అన్నీ అందుబాటులో ఉంచుతూ ఉపాధిపొందుతున్నారు వ్యాపారులు.



కొమురవెల్లిలో విస్తరాకులు అమ్ముతున్న మహిళలు



నిమ్మరసం స్టాల్‌తో జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారి



గాజుల వ్యాపారం చేస్తున్న తుపాకుల కిషన్



ఐస్‌క్రీంలు అమ్ముతున్న చిరు వ్యాపారి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులతో ఈ క్షేత్రం సమీపంలోని 30 గ్రామాలతోపాటు జిల్లాలోని పలువురికి జీవనోపాధి కలుగుతోంది. వారందరికీ మల్లన్న పెద్ద దిక్కయ్యారు. మల్లన్నను దర్శించుకోవడానికి పలు రాష్ట్రాల నుంచి ప్రతీ ఏటా లక్షల మంది భక్తులు వస్తుంటారు. ఇక్కడ ప్రతీ ఏటా జాతర బ్రహ్మోత్సవాలు మూడు నెలలపాటు కొనసాగుతాయి. జాతరకు ముందు రెండు నెలలు, జాతర తరువాత మూడు నెలలు, శ్రావణమాసం, కార్తీకమాసాల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుంది. దీంతో కొమురవెల్లి, చేర్యాల, కొండపాక, మద్దూరు, బచ్చన్నపేట, జగదేవ్‌పూర్, కరీంనగర్‌లోని కొన్ని మండలాలతోపాటు వివిధ గ్రామాలకు చెందిన సుమారు 500 మంది వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. భక్తులు సాధారణంగా శనివారం కొమురవెల్లికి చేరుకుని ఆదివారం మల్లన్నకు, కొండ పోచమ్మకు మొక్కులు చెల్లించి సోమవారం తిరుగు ప్రయాణమవుతారు. మరికొంత మంది బుధవారం చేరుకుని మొక్కులు అప్పగించి గురువారం రాత్రికి ఇంటికి తిరిగి వెళ్తుంటారు. ప్రతీ ఏటా లక్షల మంది భక్తులు రావడంతో పరిసర గ్రామాల ప్రజలు ఇక్కడి వచ్చి వ్యాపారాలు చేస్తూ స్థిర పడిపోయి మంచి జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో ముఖ్యంగా గాజుల దుకాణాలు, మిఠాయి దుకాణాలు, బొమ్మల దుకాణాలతో పాటు, తోపుడుబండ్లవారు ఇక్కడే స్థిరపడిపోయారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు రకాల వ్యాపారాలు చేస్తూ భక్తులకు సేవలందిస్తున్నవారిపై ప్రత్యేక కథనం...

కొమురవెల్లి క్షేత్రంలో పలు వ్యాపారాలు

- చుట్టూ ఇరవై గ్రామాలకు జీవనోపాధి
- సుమారు 500 మందికి మల్లన్న క్షేత్రమే జీవనాధారం

బంతిపూల దండల నుంచి గొంగళ్ల వరకు పలు వ్యాపారాలు

కొమురవెల్లిలో మల్లన్నకు కొంత మంది మహిళలు బంతిపూల దండలు తయాదు చేసి అమ్ముకుంటారు. మరికొందరు బోనాలకు వేప కొమ్మలు, నిమ్మకాయలు, పచ్చి మోతుకు ఆకుల విస్తర్లు అమ్ముతుంటారు. భక్తులకు పాలు పెరుగు, కట్టెలు, మట్టి కుండలు అమ్ముకుంటూ పరిసర గ్రామాల మహిళలు, ఆయా కులవృత్తులవారు జీవనోపాధి పొందుతున్నారు. ప్యాలాలు, చెక్కర, పుట్నాలతో చేసిన నొక్కు, బత్తీసలు, మిఠాయిలను ఇంటికి ప్రసాదంగా తీసుకుపోతారు. దీంతో వీటిని తోపుడుబండ్లపై పెట్టి అమ్ముకుంటూ పలువురు జీవిస్తున్నారు. మరికొంత మంది గాజులు, ఉంగరాలు, బొమ్మలు అమ్ముకుంటారు. స్వామివారికి భక్తులు గొంగళ్లను కానుకలుగా సమర్పిస్తారు. వరంగల్‌కు చెందిన కొంత మంది గొంగళ్లను తయారు చేసి అమ్ముతున్నారు. జాతరలో మరికొంత మంది హోటళ్ల నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

ఐస్‌క్రీమ్ బండ్లు, చెరుకు రసం బండ్లు, జ్యూస్‌స్టాల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఛాయ్ దుకాణాలు, కూరగాయలు అమ్ముకుంటూ, పండ్లు అమ్ముకుంటూ, మినరల్ వాటర్ ప్లాంటు, వాటర్ ప్యాకెట్ల అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతారు. మల్లన్నకు పట్నం వేసి భక్తుల మొక్కులు తీర్చే ఒగ్గు పూజారులు సైతం ఇతర గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. కొమురవెల్లి, కడవేర్గుకు చెందిన కుమ్మరి కులస్తులు మట్టి కుండలను తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

25 ఏళ్లుగా బొమ్మలమ్ముతున్నా..






నేను మల్లన్న క్షేత్రంలో 25 ఏళ్లుగా బొమ్మల వ్యాపారం చేస్తున్నా. ప్రతీ ఏటా ఇక్కడ బొమ్మల దుకాణం పెట్టుకుంటూ జీవనోపాధి పొందుతున్నా. చాలా మంది భక్తులు మా దుకాణంలో బొమ్మలు కొంటారు. మల్లన్న భక్తులకు రకరకాల బొమ్మలను అమ్మి జీవనోపాధి పొందడం నా అదృష్టంగా భావిస్తున్నా.

–వెంకటకృష్ణా, వడ్డేపల్లి, మెదక్ జిల్లా

ఇక్కడే స్థిరపడిపోయాం..





మల్లన్నను దర్శించుకున్న భక్తులు గుడి దగ్గరకు వచ్చి మిఠాయిని స్వామివారి ప్రసాదంగా కొంటారు. చక్కరతో బత్తీసలు, బెండ్లు, నొక్కులతోపాటు వివిధ రకాల మిఠాయి తయారు చేసి అమ్ముతాం. 20 ఏళ్ల నుంచి ఇక్కడ మిఠాయి అమ్ముకుంటున్నాం. ఇప్పుడు ఇక్కడే స్థిరపడి పోయాం. .

–పెంట నర్సింహులు, మిఠాయిల దుకాణం యజమాని, కొమురవెల్లి

8నెలలు ఇక్కడే బతుకుదెరువు





మాది మహబూబ్‌నగర్ జిల్లాలోని అముస్తాపూరు గ్రామం. మల్లన్న జాతరలో గొంగళ్లు తయారు చేసి అమ్ముతాం. ఏడాదికి 8 నెలలు మేం ఇక్కడ గొంగళ్లు తయారు చేసి అమ్ముతాం. మిగతా టైంలో మా ఊరుకు వెళ్లి వ్యవసాయం చేస్తాం. 15 ఏళ్లుగా ఇక్కడికి వచ్చి గొంగళ్లు తయారు చేసి భక్తులకు అమ్ముతున్నా. ఇక్కడ సిజన్‌లేక పోతే సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డి, మెదక్‌లలో ఊళ్లు తిరిగి గొంగళ్లు అమ్ముతుంటాం.

– కెందర్ల చంద్రయ్య, గొంగళ్ల వ్యాపారి

శనివారం వచ్చి సోమవారం వెళతాం..





మల్లన్న దగ్గరకు వచ్చే భక్తులు మా సరుకును బాగా ఇష్టపడతారు. మా స్వంత ఊరు వరంగల్ దగ్గర ఉంది. గవ్వలు, శంఖుల బొమ్మలను తయారు చేసి అమ్ముతాం. ఈ గవ్వల బొమ్మలను, శంఖుల బొమ్మలను మేమే వరంగల్‌లో తయారు చేసి ఇక్కడకు తీసుకొచ్చి అమ్ముతాం. దీని ముడిసరుకును మద్రాస్ నుంచి తీసుకొచ్చి అమ్ముకుంటాం. ఇక్కడ మాకు 9 నెలల జీవనోపాధి ఉంటుంది. ప్రతీ శనివారం ఇక్కడకు వచ్చి సోమవారం ఇంటికి వెళతాం.

–లక్ష్మణ్, గవ్వలు, శంఖుల బొమ్మల తయారీదారులు, వరంగల్

17 ఏళ్ల నుంచి చుడువ అమ్ముతున్నా





నేను చుడువ చేసి అమ్ముతా. మాది సాయంత్రం పూట గిరాకీ. నేను 17 ఏళ్లుగా కొమురవెల్లిలో చుడువ అమ్ముకుంటున్నా. జాతర టైంలో శని, ఆది, సోమవారాలు గిరాకీ బాగా ఉంటుంది. జాతర అయిపోయిన సమయంలో కూడా భక్తులు చాలా మంది వస్తున్నారు. ఇప్పుడు ఇక్కడకు వచ్చే మల్లన్న భక్తులకు మా చుడువ అంటే చాలా ఇష్టం. చుడువను చాలా మంది రాత్రి పూట కొంటారు. మా చుడువను భక్తులు, స్థానిక వ్యాపారులు బాగా ఇష్టపడి కొంటారు.

– బండారి రాజయ్య, చుడువ విక్రయదారు

సంపూర్ణ మద్య నిషేధం దిశగా మరో గ్రామం

తొగుట(దుబ్బాక): మొన్న ఎల్లారెడ్డి పేట.. నిన్న కాన్గల్.. నేడు ఘణపురం. ఈ గ్రామాల ప్రజలు సంపూర్ణ మద్య నిషేధ బాటపట్టారు. మద్యపానంతో వచ్చే అనర్థాలను తెలుసుకున్నారు. మద్యం మహమ్మారితో కుటుంబాలు ఆర్థికంగా ఛిన్నాభిన్నమవుతున్నాయని గ్రహించారు. మహిళలు, యువకులు కలిసి ఎలాగైనా మద్యం మహమ్మారిని గ్రామం నుండి తరిమేయాలని నిర్ణయించారు. వీరి ప్రయత్నానికి తొగుట ఎస్ఐ రంగ కృష్ణాగౌడ్ తోడుగా నిలిచారు. గ్రామంలో చిన్నా పెద్ద ముసలి తేడా లేకుండా ఒక్కటై మద్యపాన నిషేధించాలని గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమై మద్యం అమ్మినా, కొనుగోలు చేసినా, తాగినా రూ. లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరూ మద్యం తాగబోమని ప్రతిజ్ఞ చేశారు. బుధవారం నుండి గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో మద్యపాన నిషేధాన్ని పాటిస్తున్న మూడవ గ్రామం ఘణపురం అని అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ సూచనల మేరకు సహాయాన్ని అందిస్తామన్నారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ శాఖ కళాబృందం ద్వారా కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మద్యంతో జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కం స్వామి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పులగూర్ల ఎల్లారెడ్డి, నాయకులు నారాయణ, మల్లేశం, స్వామితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ కృష్ణ

పుత్ర కామేష్టి యాగం పూర్తి


యాగంలో పాల్గొన్న దంపతులు


సత్యవీర్ స్వామీజీ, యోగా సిద్ధిరాములు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్ స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయ న పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నా రు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చె ప్పారు. అనంతరం వారికి యోగాసనా లు, ప్రాణా యామం తదితర అం శాలపై శిక్షణ ఇచ్చారు. యాగం నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. ఇంకా వి వరాలు తెలుసుకోవా లను కుంటున్నవారు 9248828666 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందని స్వామీజీ వివరించారు.

'ప్రతిదాడులకు పాల్పడతాం'

సిద్దిపేటఎడ్యుకేషన్: దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రతిదాడులకు పాల్పడతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మన్నె కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎడ్లగురువారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సంఘ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సంపత్‌పై డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, అతని అనుచరులు దాడికి పాల్పడటం సరికాదన్నారు. దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, రాజు, వర్మ, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం వంద మందికి ఉపాధి కల్పించాలి

ఈజీఎస్ పనులపై ఎఫ్ఏలకు డీఆర్‌డీఏ పీడీ సూచన

సిద్దిపేటటౌన్: జిల్లా వ్యాప్తంగా 400 గ్రామాల్లో ప్రతి గ్రామంలో రోజుకు కనీసం వంద మందికి ఉపాధి కల్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని డీఆర్‌డీఏ పీడీ స్వామిగౌడ్, డీపీఓ సురేష్‌బాబు అన్నారు. బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి ఎంపీడీఓలు, ఏపీఓలు, ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ కార్యక్రమంలో భాగంగా కార్మికులకు పని కల్పనలో ఇప్పటి వరకు 65 శాతం పని కల్పించామని, ఇంకా 35 శాతం పని కల్పించాలన్నారు. గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠధామాలు, డంపింగ్ షెడ్స్, సోక్‌పిట్స్, క్లీన్ అండ్ గ్రీన్, మరుగుదొడ్ల నిర్మాణాల వాడకం, గ్రామ పంచాయతీల ఎన్నికలు, గ్రామసభల నిర్వహణ, పన్ను వసూలు, అభివృద్ధి నిధులు, లేబర్ రిపోర్టు, బడ్జెట్ వినియోగం, పెండిగ్ మస్టర్ రోల్స్, సమాచార బోర్డులు, పనిప్రదేశంలో ఉంచే వివరాలు, జియో ట్యాగింగ్, తెలంగాణకు హరితహారం కార్యక్రమం అమలు, వాచ్ అండ్ వార్డు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్టు డీపీఓ, డీఆర్‌డీఓ వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డీపీఓ, డీఆర్‌డీఓ పీడీ

డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి


జేసీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: డప్పులు కొడుతూ, చెప్పులు కుడుతూ.. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేద మాదిగలకు రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లద్దనర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ డప్పు కొడుతూ, చెప్పులు కుడుతూ ఎందరో నిరుపేద మాదిగలు కటిక దరిద్రాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. వారికి నెలకు రూ.2 వేల పింఛన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఏళ్ల తరబడి చేస్తున్న ఎస్సీ వర్గీకరణకు వెంటనే పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

5న మల్లన్న హుండీ లెక్కింపు

దుబ్బాక: తెలంగాణ రాష్ట్రంలోనే పుణ్యక్షేత్రమైన రేగులకుంట మల్లికార్జున స్వామి దేవాలయ హుండీ లెక్కింపు ఈ నెల 5న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన దుబ్బాక విలేకరులతో మాట్లాడుతూ.. లెక్కింపునకు ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

17న దేశవ్యాప్త సమ్మె

మెదక్ మున్సిపాలిటీ: ఈ నెల 17న దేశవ్యాప్త సమ్మెలో కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లు పాల్గొంటారని, సంబంధిత జిల్లా అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సమ్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, కస్తూర్బా టీచర్స్, సెకండ్ ఏఎన్ఎంలు, యూరోపీఎన్ ఏఎన్ఎంలు, 104, 108, ఉద్యోగులు, బ్యాంకుమిత్రలు, సాక్షరభారతి, ఎఫ్ఏలు, ఐకేపీ వీఓఏలు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

జాగృతి జిల్లా అధ్యక్షురాలికి సన్మానం

మెదక్‌మున్సిపాలిటీ: తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లికను హైదరాబాద్‌లోని సుందరయ్య కళావిజ్ఞాన కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సుందరయ్య కళావిజ్ఞాన కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమాజ సేవ చేసే మహిళలను సన్మానించారు. మహిళా చైతన్యానికి కృషి చేస్తున్న జాగృతి జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లిక సేవలను గుర్తించి సావిత్రీబాయి పూలే అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లం మాధవి ఘనంగా సన్మానించారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

సిద్దిపేట ఎడ్యుకేషన్: మహిళా అక్షరాస్యతకు కృషిచేసిన సావిత్రీబాయి పూలే జయంతి బుధవారం జిల్లాలో ఘనంగా జరిగింది. సిద్దిపేటలోని వివిధ కళాశాలలు, పాఠశాలలతో పాటు పలు విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ భవాని, హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు మాట్లాడారు. రచన, అనురాధ, నిర్మల, మహేశ్వరి, వేణు, రామాచారి, ప్రభు, నవీన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు, డాక్టర్ సామసువర్ణాదేవి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిడిశెట్టి రాజు అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన ధర్మాజీపేట పాఠశాల పీఈటీ జ్యోతిని అభినందించారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జనవరి 3ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కలెక్టరేట్‌లో ఏఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా కార్యదర్శి తాటికొండ రవి, నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలస్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

నకిలీ ఎరువులు అమ్ముతున్నారంటూ ఆగ్రహం

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలం మిన్‌పూర్ గ్రామంలో నకిలీ ఎరువులు అమ్ముతున్నారంటూ బుధవారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు గ్రామంలోకి వచ్చి బయోఫర్టిలైజర్ పేరిట రూ.999కు ఒక బ్యాగు అమ్మారని, గత డిసెంబర్ 25న కొందరు రైతులు బయోఫర్టిలైజర్ సంచులు కొనుగోలు చేసి పొలంలో చల్లగా.. ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఫర్టిలైజర్ అమ్మేందుకు అనుమతి పత్రాలు చూపాలంటూ డిమాండ్ చేశారు. అవి తమ యజమాని వద్ద హైదరాబాద్‌లో ఉన్నాయంటూ సిబ్బంది చెప్పారు. అనుమానించిన రైతుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలికి వచ్చిన ఏఎస్సైలు నర్సింలు, మల్లేశం యజమానులను మెదక్‌లోని కమర్షియల్ టాక్స్ అధికారి వద్దకు పంపారు.

గ్రంథాలయాల అభివృద్ధిపై సీఎం శ్రద్ధ

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి
- ములుగు శాఖా గ్రంథాలయ సందర్శన



ములుగు గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ములుగు(గజ్వేల్): గ్రంథాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ములుగు శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 21 గ్రంథాలయాలు పనిచేస్తుండగా అందులో 17 శాఖా, 4 గ్రామీణ గ్రంథాలయాలున్నట్లు తెలిపారు. జిల్లాలోని 14 గ్రంథాలయాలకు సొంత భవనాలుండగా, మిగతా వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అన్ని గ్రంథాలయాల్లో పాఠకులకు కావలసిన పుస్తకాలు అందుబాటులోకి తెచ్చేందుకు, ఫర్నిచర్ కొరత లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రం, ములుగు ఎంపీటీసీ సభ్యుడు కిష్టయ్య, సర్పంచులు కైలాసం, సుధాకర్‌రెడ్డి, లైబ్రేరియన్ సబిత, జగదేవ్‌పూర్ మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు బస్సు సౌకర్యం

సాక్షి ఎఫెక్ట్..



సాంబశివరావు, ఆర్టీసీ, డిపో మేనేజర్

హుస్నాబాద్‌రూరల్: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బస్ సౌకర్యం లేక నిత్యం 6 కి.మీ దూరం 'నడక'యాతనపడుతున్న తీరుపై 'సాక్షి'లో బుధవారం 'తీరని వెతలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. హుస్నాబాద్ ఆర్టీసీ డీఎం సాంబశివరావు ఆధ్వర్యంలో అధికారులు కళాశాలకు వెళ్లారు. కళాశాల సమయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల నడక కష్టాలను తీర్చేందుకు గురువారం నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు డీఎం సాంబశివరావు తెలిపారు. హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఉదయం 8.40 గంటలకు బస్సు ఉంటుందని, విద్యార్థులు సమయానికి వచ్చి దానిలో వెళ్లవచ్చని చెప్పారు. సాయంత్రం 5.40 గంటలకు కిషన్‌నగర్‌కు బస్సు వస్తుందని చెప్పారు. విద్యార్థులు బస్సు సౌకర్యం వినియోగించుకోవాలన్నారు.

ఎల్లాయపల్లి పెద్దగండి చెరువుకు మహర్దశ

- రూ. 1.12 కోట్లు మంజూరు
- మంత్రి హరీశ్‌రావు

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఎల్లాయపల్లి గ్రామ శివారులోని పెద్దగండి చెరువు దశ తిరిగింది. చెరువు మరమ్మతులు చేపట్టడంతో మహర్దశ పట్టనుంది. మిషన్ కాకతీయ 4వ విడతలో పెద్ద గండి చెరువు అభివృద్ధికి రూ. 1.12 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. బుధవారం ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ గతంలో పెద్ద గండి చెరువు చూస్తే ఇది చెరువేనా అనే అనుమానాలు వ్యక్తమయ్యేయని, అలాంటి చెరువు అభివృద్ధికి నోచుకోనుందన్నారు. ఈ నిధులతో 5 మీటర్ల కట్ట వెడల్పు, అలుగు కింద భాగంలో వంతెన నిర్మాణం, కట్టలోపలి భాగంలో రాతి తెట్టె కట్టకం, సాగు నీటి కాల్వల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ చెరువు కింద 250 ఎకరాల ఆయకట్టు ఉందని, చెరువు అభివృద్ధి చెందడంతో ఆయకట్టు ప్రాంతంలో ఉన్న పొలాలకు నీరు చేరడంతోపాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు.. పెద్దగండి చెరువు అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు.

రైతుల్లో ఆనందం

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని బీడు భూములు పెద్దగండి చెరువు మరమ్మతులు చేపడితే సస్యశ్యామలమవుతాయని రైతులు సంతోషపడుతున్నారు. భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయంటున్నారు. చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, జెడ్పీటీసీ కమల రామచంద్రంలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరా క్రాంతి ప్రగతి పథం

- రబీలో 70 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- రైతులకు రూ.11.19 కోట్ల చెల్లింపు
- శ్రీనిధి ద్వారా మహిళా రుణాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డిల ప్రశంసలు
- స్వశక్తి గ్రూపు మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు



మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఏపీఎం తిరుపతిగౌడ్ (ఫైల్)

కోహెడ(హుస్నాబాద్): కోహెడ ఇందిరా క్రాంతి పథం స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులు రైతుల ఆర్థికాభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నారు. మండల వ్యాప్తంగా 7 ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధర కల్పనలో దోహదపడ్డారు. స్వశక్తి మహిళలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలను మంజూరు చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి సహకరిస్తూ ప్రగతిని సాధిస్తోంది ఇందిరా కాంత్రి పథం స్వశక్తి మహిళా గ్రూపు.

శ్రీనిధిలో రూ.20.89 కోట్ల రుణాలు

శ్రీ నిధి ద్వారా 4588 మంది సభ్యుల కార్యనిర్వహణలో రూ.20.89 కోట్లు రుణాలు సమకూర్చి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. జిల్లా వ్యాప్తంగా శ్రీ నిధి నిర్వహణలో రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఐకేపీ ఏపీఎం తిరుపతిగౌడ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రత్యేక గుర్తింపు..

కోహెడ ఇందిరా క్రాంతి పథం ద్వారా మండలవ్యాప్తంగా రబీ, ఖరీఫ్‌లలో శనిగరం, కోహెడ, తంగళ్లపల్లి, కూరెల్ల, బస్వాపూర్ తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామైక్య సంఘాలకు జమచేసి వారి ఆర్థికాభివృద్ధికి సహకరిస్తోంది ఈ గ్రూపు. గత ఖరీఫ్, రబీలో సిద్దిపేట జిల్లాలో అధిక ధాన్యాన్ని సేకరించి మంత్రి హరీష్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డిలతో ప్రశంసలు పొందింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 749 మంది రైతుల వద్ద 70వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి.. 11.19కోట్ల డబ్బులు చెల్లించారు.

189 మందికి రూ. 7.73 కోట్ల రుణాలు

గత ఆర్థిక సంవత్సరం మండలంలోని 34 గ్రామైక్య సంఘాల్లోని 189మంది మహిళలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.7.73కోట్లు రుణాలు మంజూరు ఇప్పించారు. ఇందులోని 10,140 మంది మహిళలకు రుణాలు అందించేందుకు ఐకేపీ సిబ్బంది కృషి చేస్తున్నారు. అలాగే సుమారు 500 మంది వృద్ధులకు అభయహస్తం పింఛన్ల మంజూరులో సిబ్బంది కృషి చేస్తున్నారు.



కూరెల్లలో మహిళా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం

21 గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలు..

మండలంలోని 21 గ్రామాల్లో మహిళ సమాఖ్య భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఎంపీ వినోద్‌కుమార్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ల నిధుల నుంచి రూ.4లక్షలు చొప్పున ప్రతీ భవనం నిర్మాణానికి రూ.12లక్షలు మొత్తం రూ. 2.52కోట్లు మంజూరయ్యాయి.

సమష్టి కృషితో ముందుకు వెళ్తున్నాం



ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమష్టి కృషితో ఐకేపీని ముందుకు తీసుకెళ్తున్నాం. మహిళా గ్రూపు సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. రైతుల కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.. ప్రభుత్వ మద్దతు ధరను కల్పిస్తున్నాం.

– తిరుపతిగౌడ్, ఐకేపీ ఏపీఎం కోహెడ

బ్యాంకులో తక్కువ వడ్డీతో అప్పులు ఇత్తుండ్రు..



గ్రూపు సభ్యులకు తక్కువ వడ్డీతో బ్యాంకుల అప్పులు ఇత్తుండ్రు.. డబ్బులను ఇంటి ఖర్చులకు పెట్టుకుంటున్నం. నెలకు తప్పకుండా అప్పులను జమ చేసి బ్యాంకుల కడుతున్నం. మాకు ఎలాంటి బాధలేదు. చాలా సంతోషంగా ఉన్నది.

– ముంజ జయంతి, మహిళా గ్రూపు సభ్యురాలు, కోహెడ

దేవేందర్‌పై అట్రాసిటీ కేసు

ప్రజాసంఘాల డిమాండ్



ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సిద్దిపేటటౌన్: కొండపాక మండల కేంద్రానికి చెందిన దళిత ప్రజాప్రతినిధులు బర్రె శ్రీనివాస్, ఆరుట్ల సంపత్‌లను కులం పేరుతో దూషించడమే కాకుండా విచక్షణ రహితంగా దాడి చేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని దళిత ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో చిట్టి దేవేందర్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దేవేందర్‌రెడ్డి వల్ల శ్రీనివాస్, సంపత్ కుటుంబాలకు ప్రాణభయం ఉందని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. అలాగే వెంటనే చిట్టి దేవేందర్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బాబు, కరికె శ్రీనివాస్, గ్యాదరి జగన్, యాదగిరి, ఖమ్మంపల్లి యాదగిరి, జంగిటి శ్రీనివాస్, ఎల్లేశ్, దేవయ్య, రమణ, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుల కళ్లు తెరిపిద్దాం

టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రసాద్



మాట్లాడుతున్న ప్రసాద్

దుబ్బాకటౌన్: రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను బలంగా నిర్మించి పాలకుల కళ్లు తెరిపిద్దామని టీ మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు బి. ప్రసాద్ అన్నారు. బుధవారం దుబ్బాక మండల స్థాయి టీమాస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలను ఎజెండా పైకి తెచ్చి సమస్యలను పరిష్కరించే దిశగా ఉమ్మడి ఉద్యమాలను చేపడదామన్నారు. ఇప్పటి వరకు ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు ఎవరికి వారే పోరాటాలు చేస్తున్నారని, నేడు టీమాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించడానికి గ్రామాల్లో టీమాస్ సంఘాలు సర్వేలు చేసి సమస్యలపై ఈ నెల 11 నుంచి మండలాధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని, 16 నుంచి నాలుగు రోజులు మండల కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేయాలని, 22న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశంలో దళితులపై రోజు రోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా కోటి ఉద్యోగాలన్న నరేంద్ర మోదీ ఉన్న ఉద్యోగాలను, ఉపాధిని ఊడకొడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు భిన్నంగా పాలన నడుస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీమాస్ సభ్యులు గోపాల స్వామి, గొడ్డుబర్ల భాస్కర్, కమ్మరి రామకృష్ణ, చంద్రారెడ్డి, సాధిక్, ప్రశాంత్, యాదగిరి, మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
గురువారం | జనవరి | 4 | 2018

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

న్యూస్ బాక్స్

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన

హత్నూర(సంగారెడ్డి):మంద కృష్ణమాదిగ శాంతియుతంగా వర్గీకరణ కోసం ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నగేష్, పెంటయ్య, ప్రవీణ్, రాజు, శంకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లను సందర్శించిన ఎంఈఓ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలను సాధించేందుకు మండలంలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ దండు అంజయ్య సూచించారు.బుధవారం బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేటతో పాటుగా పలు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పది ప్రత్యేక తరగతులను పరిశీలించారు. సీఆర్పీలు నగేష్, నిరంజన్, మెసెంజర్ లక్ష్మణ్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంగారెడ్డి జోన్:తెలంగాణ వస్తే బతుకులు మారుతాయంటూ బంగారు తెలంగాణ పేరుతో మూడున్నరేళ్లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలను విస్మరించిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, టీమాస్ నాయకులు సాయిలు అన్నారు. బుధవారం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో టీమాస్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సర్వేలో టీమాస్ సభ్యులు రాంచందర్, నగేష్, దేవయ్య, సత్తయ్య, వీరేశం, కృష్ణ, గణేష్, మల్లేశం, భారతమ్మ , గోపాల్‌లున్నారు.

సావిత్రిబాయికు నివాళి

టీమాస్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా బాలిక విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన మహాత్మ సావిత్రిబాయి పూలే ఎందరికో ఆదర్శమన్నారు. నేటి సమాజంలో వారి స్ఫూర్తి అనుసరణీయమన్నారు. టీమాస్‌నాయకులు ఉన్నారు.



హెచ్చరిక బోర్డులేవి?

సంగారెడ్డి టౌన్:పట్టణ ప్రధాన రహదారిపై ఇసుక ట్రాక్టర్‌ను ఉంచడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. డివైడర్ పనుల్లో భాగంగా ఇసుక ట్రాక్టర్‌ను ఐటీఐ సమీపంలో రోడ్డుపై నిలిపి ఉంచారు. అధికారులు స్పందించి హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి





హత్నూర: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రాజయ్య, సంగారెడ్డి రూరల్: మాట్లాడుతున్న ఎంపీ ఖాజ



కొండాపూర్: మాట్లాడుతున్న కూన వేణు



మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో..





సదాశివపేట రూరల్: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు, సంగారెడ్డి జోన్: గిరిజన నాయకుల ఆధ్వర్యంలో..



సంగారెడ్డి జోన్: ఓడీఎఫ్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు



టీజేఏసీ ఆధ్వర్యంలో

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



సదాశివపేట(సంగారెడ్డి):ఆత్యవసర సమయంలో శస్త్ర చికిత్స లు చేయించు కున్న నిర్భాగ్యులకు, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 63 మంది లబ్ధిదారులకు రూ.19.62 లక్షల విలువైన చెక్కులను బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పెద్దగొల్ల అంజనేయులు, కొండాపూర్ ఎంపీపీ విఠల్, ఆత్మ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కంది, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణాగౌడ్, సదాశివపేట, సంగారెడ్డి, కంది, కొండాపూర్, మండలాల పార్టీ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, అశోక్, చేర్యాల ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు చిన్న, రత్నాకర్‌రెడ్డి, మైమూద్, ఆరిఫోద్దిన్, రాధాకృష్ణ, రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

సంగారెడ్డి జోన్: మహారాష్ట్రలో దళితులపై దాడులు చేస్తున్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ– టీమాస్ ఆధ్వర్యంలో బుధవారం కొత్త బస్టాండ్ ఎదుట నిందితుల దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాజయ్య, అనంతయ్య , యాదవరెడ్డి, రవి,రమేష్, శివకుమార్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: పట్టు పరిశ్రమ

లత, పట్టు పరిశ్రమ అధికారి



సంగారెడ్డిజోన్ :

ప్రశ్న: జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి? తెలపగలరు?

జవాబు: ప్రస్తుతం జిల్లాలో 250 ఎకరాల్లో మల్బరీతోట సాగు అవుతోంది. అదనంగా 38 ఎకరాలకు విస్తరించింది. వచ్చే ఏడాది 300 ఎకరాలకు ప్రణాళికలు రూపొందించుకున్నాం.

ప్రశ్న:ఉత్సాహం చూపడానికి కారణం ఏమిటి?

జవాబు:మార్కెట్‌లో ఆశాజనకమైన ధర ఉంది. దీంతో పాటు సంవత్సరం పొడవునా ఐదు నుంచి ఆరు లక్షల వరకు అన్ని ఖర్చులు పోగా మిగలడంతో నూతనంగా వ్యవసాయంలోకి వస్తున్న యువత సాగు వైపు ఉత్సాహం చూపుతున్నారు.

ప్రశ్న: మల్బరీ సాగుకు ప్లానిటేషన్ ఎలా?

జవాబు:ప్రస్తుతం వచ్చే ఏడాది కోసం రెండు లక్షల మొక్కలను సంస్థ నర్సరీలో పెంచుతున్నాం. ఔత్సాహికులైన రైతాంగానికి ఇప్పటి నుంచి జూన్ వరకు నర్సరీలో మొక్కలను పెంచుకోవాలి. అందుకోసం రూ.7వేల వరకు సబ్సిడీ ఉంటుంది.

ప్రశ్న: నాటిన మొక్కలు ప్రతిఫలం ఎప్పుడు ఇస్తాయి?

జవాబు: పదిహేను ఏళ్ల పాటు శాస్త్రవేత్తలు సూచించిన మేరకు ఎరువులు, పశువుల పెడను వేసుకుంటే మంచి నాణ్యత గల ఆకులు రావడం వల్ల నాణ్యమైన గుడ్లు వస్తాయి. వాటి ఆధారంగానే మెరుగైన ధరలు మార్కెట్‌లో ఉంటాయి.

ప్రశ్న: మార్కెట్ సదుపాయాలు ఎక్కడెక్కడ ఉన్నాయి?

జవాబు:తెలంగాణలో హైదరాబాద్, జనగాం, ఆంధ్రప్రదేశ్ హిందూపురం, మదనపల్లి, కర్ణాటక రాంనగర్ ఉన్నాయి.

ప్రశ్న: మార్కెట్‌లో దళారీ వ్యవస్థ ఏమైనా ఉందా?

జవాబు: మార్కెట్‌లో దళారీ వ్యవస్థ లేదు. పారదర్శకంగా గుడ్ల నాణ్యతను బట్టి అధికారులు నిర్ణయించిన ధరకు ఓపెన్ యాక్షన్‌లో కొనుగోళ్లు జరుగుతాయి.

‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.



అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపోడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ ఎస్‌జీటీ - తెలుగు ప్రత్యేకం



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష-వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?

1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?

1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన-పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం-సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య-శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు-బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్-2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్-2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్-2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్-2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి - రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్దాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్-2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్-2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్-2012)*
1) బౌ-వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్-2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం - మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం - యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం - లిబ్నిజ్
4) పూపూ వాదం - కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటిది. పర భాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష - స్థానిక భాష
3) ప్రథమ భాష - అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా ‘అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల’ తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి








ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

వ్యవసాయ విద్యార్థుల పల్లెబాట



క్షేత్ర పర్యటనకు వచ్చిన విద్యార్థులు



అల్గోల్ గ్రామ పటం గురించి వివరిస్తున్న విద్యార్థిని

జహీరాబాద్: హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు పల్లెబాట పట్టారు. వ్యవసాయంతో పాటు, అందుబాటులో ఉన్నవనరులను ఏ విధంగా రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారనే విషయాలను సేకరించారు. బుధవారం జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామాన్ని అగ్రికల్చర్ బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 110 మంది విద్యార్థులు సందర్శించారు. గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం కార్యక్రమం కింద వారు గ్రామాన్ని సందర్శించారు. ప్రస్తుతం గ్రామంలో వ్యవసాయం ఎలా ఉంది? ఏయే పంటలను సాగు చేసుకుంటున్నారు? అందుబాటులో ఉన్న వనరులు ఏమిటి? సద్వినియోగం చేసుకుంటున్నారా? తదితర సమాచారాన్ని సేకరించారు. ప్రార్థనా మందిరాలు, ఇళ్లు, మరుగుదొడ్ల గణాంకాలను సేకరించారు. గ్రామంలో రైతులు అధికంగా చెరకు పంటను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. వ్యవసాయానికి రసాయన ఎరువులు వాడుతున్నట్లు తెలుసుకున్నారు. గ్రామం భూభాగం పటాలను వేసి రైతులకు సూచించారు. అంతకు ముందు పస్తాపూర్‌లోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీని సందర్శించారు. అనంతరం మాచ్‌నూర్ గ్రామాన్ని సందర్శించి రేడియో స్టేషన్ నిర్వహణ గురించి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న చిరు ధాన్యాల విత్తన బ్యాంకును సందర్శించారు. సేకరించిన విత్తనాలను రైతులకు అందిస్తున్న పద్ధతుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల వెంట యూనివర్సిటీ ప్రొఫెసర్ ఐ.శ్రీనివాసరావు, ప్రొఫెసర్ జి.సామ్యూల్, టీచింగ్ అసోసియేట్ పి.అర్చన, వ్యవసాయ శాఖ డీఏఓ డి.వైద్యనాథ్, సర్పంచ్ గౌతంరెడ్డి, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఏఈఓ మోహన్, డీడీఎస్–కేవీకే ప్రతినిధులు గాయత్రి, రాకేష్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రూప్‌గా విద్యార్థులు

జాతీయస్థాయికి ‘తారా’ విద్యార్థి



సంజనను అభినందిస్తున్న ఎస్పీ

కొండాపూర్ (సంగారెడ్డి): సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీ మైదానంలో డిసెంబర్ 17న ఏలైట్ హుమెన్ సీనియర్ నేషనల్ చాంపియన్‌షిఫ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో తారా డిగ్రీ కళాశాల విద్యార్థిని సంజన 51/54 కిలోల విభాగంలో బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించింది. జాతీయ స్థాయిలో ఈ నెల 6 నుంచి 12 వరకు హర్యానలోని రోహటగ్‌లో జరిగే ఏలైట్ హుమెన్ సీనియర్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ తెలిపారు. దేశవాలీ పోటీల్లో గెలుపొంది ప్రపంచ స్థాయిలో దేశానికి ప్రాతినిథ్యం వహించాలనీ జిల్లా ఎస్పీ విద్యార్థినికి సూచించారు. జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థికి కోచ్ కృష్ణ, పీడీ జనార్దన్, శంకర్‌కుమార్, కరుణాకర్ తదితరులు అభినందించారు.

చిన్నారులు క్రీడల్లో రాణించాలి



చిన్నారిని సన్మానిస్తున్న సోమిరెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చిన్నారులు విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర కంగ్‌ఫూ పోటీలో గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించిన తెల్లాపూర్‌కు చెందిన చిన్నారి మానసను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యతోపాటు క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్‌టీయూసీ నాయకులు సత్తయ్య, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

అందరూ సుఖంగా ఉండాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి జోన్: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ మినిస్ట్రీయల్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన అదనపు ఎస్పీ మహేందర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ షేక్‌హైదర్, ఏఆర్‌డీఎస్పీ సంజీవ్, ఆర్ఐ హరిలాల్, డీపీఓ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సలీమ్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

‘గుడ్లగూబ’పై చిత్రలేఖన పోటీలు



చిత్రాలను చూపుతున్న విద్యార్థులు

జిన్నారం(పటాన్‌చెరు): మార్చి మొదటి వారంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని హోస్టన్‌లో జరిగే అంతర్జాతీయ గుడ్లగూబ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించే ‘గుడ్లగూబ’ చిత్రలేఖనం పోటీలను బుధవారం మండలంలోని బొల్లారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం పాఠశాల గైడ్ ఉపాధ్యాయుడు అడ్డాడ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ 6 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించామన్నారు. విద్యార్థులు వేసిన ఈ చిత్రాలను అమెరికా ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఇందుకు సంబంధించిన ఫలితాలు ఫిబ్రవరిలో వెలువడుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రాలను, తగిన బహుమతులను అమెరికా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇలాంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు.

ముగిసిన మోతీమాత జాతర



హుండీ డబ్బును లెక్కిస్తున్న సిబ్బంది

జహీరాబాద్ టౌన్: గిరిజనుల కులదైవంగా భావించే మోతీమాత ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. మూడు రోజుల పాటు కొనసాగిన జాతరకు జహీరాబాద్ ప్రాంతంతో ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సం ఖ్యలో గిరిజనుల తరలివచ్చారు. దీంతో ఉప్పర్‌పల్లి తండాలోని మోతీమాత ఆలయ ప్రాంగణం కిట కిటలాడింది. జాతర చివరి రోజు గిరిజనులు అమ్మవారిని దర్శించుకుని గృహోపకరణ వస్తువులను కొనుగోలు చేశారు. జాతరలో వెలసిన దుకాణాల్లో సందడి కనపించింది. ఉత్సవాలు ముగియడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ డబ్బును లెక్కించారు. కాగా లెక్కింపు కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది.

5 నుంచి డే అండ్ నైట్ ఫుట్‌బాల్ టోర్నీ



బాగారెడ్డి స్టేడియం

జహీరాబాద్: అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు జహీరాబాద్ మరో మారు వేదిక కానుంది. ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఫుట్‌బాల్ పోటీలు జరగనున్నాయి. స్థానిక బాగారెడ్డి స్టేడియంలో నిర్వహించతలపెట్టిన డే అండ్ నైట్ పోటీలను యంగ్‌స్టార్ స్పోర్టింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగను న్నాయి. గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించిన జహీరాబాద్ పట్టణంలోని ముసానగర్ కాలనీకి చెందిన విఖార్ మెమోరియల్ పేరిట టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో మహారాష్ట్రలోని ముంబాయి, జాల్నా, పర్బనీ, నాందేడ్, కర్ణాటకలోని ఉద్గీర్, బీదర్, గుల్‌బర్గా జట్లతో పాటు రాష్ట్రంలోని జహీరాబాద్, హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందిన 16 జట్లు పాల్గొననున్నాయి. నాకౌట్ దశలో డే అండ్ నైట్ పోటీలను నిర్వహించతలపెట్టారు. కోచ్‌లు ఎజాజ్, ఎం.డి.బాబన్, ఎం.డి.అక్బర్‌ల ఆధ్వర్యంలో టోర్నమెంట్ జరగనుంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే జట్లకు ఉచిత భోజన, నివాస ఏర్పాట్లను చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.25వేల నగదు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.15వేల నగదు పారితోషికం గా ఇవ్వనున్నారు. పోటీల్లో జహీరాబాద్‌కు చెందిన మూడు జట్లు పాలుపంచుకోనున్నాయి. హైదరాబాద్ నుంచి జవహర్‌లాల్ క్లబ్, అబ్బాస్ యానిమిక్, గోల్కొండ జట్లు పోటీల్లో పాల్గొననున్నాయి.

క్రీడాభిమానులకు పండగే..

మూడు రోజుల పాటు జరిగే ఈ డేఅండ్ నైట్ మ్యాచ్‌లతో క్రీడాభిమానులకు పండుగ వాతావరణం ఏర్పడనుంది. గత నెలలో డే అండ్ నైట్ అంతర్‌రాష్ట్ర క్రికెట్‌టోర్నమెంట్ పది రోజుల పాటు జరి గింది. క్రీడాభిమానులు ఈ పోటీలను ఆ సక్తితో చూశారు. మరో మారు ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆనందంలో ముంచెత్తనుంది.

పీఆర్సీ అమలకు ఉపాధ్యాయుల ఆందోళన



ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

నారాయణఖేడ్: పదకొండవ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ ఎదుట ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి అశోక్‌లు మాట్లాడారు. 10వ పీఆర్సీ 2013 జూలై 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చినందున 11వ పీఆర్సీ కమిటీని కూడా 2018 జూలై నుంచే అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వాల తప్పిదాల వల్ల ఇప్పటికే రెండు పీఆర్సీలను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, విఠల్, యాదయ్య, శశికాంత్, ఏసుదాస్, గోవర్ధన్, రాజ్‌కుమార్, బాబురావు పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఆర్టీసీ దుకాణాల సముదాయం ముందు పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. దుకాణాల సముదాయం ముందు నుంచి మురికి కాలువలను తవ్వారు. కాలువల్లో చెత్త పేరుకుని మురికి నీరు ముందుకు వెళ్లకుండా రోడ్డుపైకి వస్తోంది. దీంతో పారిశుద్ధ్య సమస్య నెలకొంది. సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9948499244

న్యూస్ బాక్స్

భగీరథ నల్లా కనెక్షన్ల పనులు ప్రారంభం

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ పనుల సర్వేను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రారంభించారు. బుధవారం కొల్లూర్, గంగాపూర్ గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఏఈ సాబేర్‌హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రాజుకుమార్‌లు పర్యటించి ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు, పనులు చేసేందుకు కావాల్సిన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల క్రితం మండలంలో మొదటిసారిగా గంగాపూర్ గ్రామానికి మిషన్ భగీరథ నీరు వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షుడు సుధామపాటిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపుతో గ్రామాభివృద్ధి

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామంలో ఇంటి పన్ను చెల్లించటం వల్ల గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఇంటి పన్ను వసూలు చేశారు. గ్రామంలో పన్ను రూ. 2లక్షల 40వేలు డిమాండ్ ఉండగా ఇప్పటివరకు రూ.28వేల వరకు వసూలు అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ ఇంటికి పన్ను చెల్లించేందుకు నోటీసులు అందించామన్నారు. ప్రతి ఒక్కరూ పన్ను చెల్లించాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పూర్తి స్థాయిలో పన్ను వసూలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఇస్మాయిల్, నిజామోద్దీన్, గ్రామస్తులు నాగయ్యస్వామి, రబ్బాని, నాగయ్య పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలని వినతి

న్యాల్‌కల్(జహీరాబాద్): పోలీసులు అరెస్టు చేసిన మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ మందకృష్ణ దీక్ష చేస్తుండగా అరెస్టు చేయడం శోచనీయమన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ముందు నాయకులు మొగులప్ప, ప్రేమ్, చిరంజీవి, సంజీవయ్య, దేవదాస్ తదితరులు ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ దశరథ్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

ఈ రోడ్డు ఇలా.. వెళ్లేది ఎలా?

ఎప్పుడో పదిహేనేళ్ల క్రితం వేసిన రోడ్డు రాజకీయ కారణాల వల్ల బీటీకి నోచుకోవడం లేదు. వేసిన కంకర కూడా లేచిపోయి వాహనాలు కాదు గదా.. కనీసం పాదచారులు కూడా నడవలేని విధంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు కమ్ముకొని రోడ్డు మూసుకుపోయే విధంగా మారింది. దీంతో రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయి మండలంలోని గుంజోటి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే..

- రోడ్డు అధ్వానంగా మారడంతో రాకపోకలు బంద్
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు
- అవస్థలు పడుతున్న గుంజోటి గ్రామస్తులు



అధ్వానంగా హద్నూర్-గుంజోటి రోడ్డు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని గుంజోటి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. ప్రభుత్వం 1997లో గ్రామానికి రోడ్డు వేసేందుకు జన్మభూమి కార్యక్రమం కింద నిధులు మంజూరు చేసింది. మంజూరైన నిధులతో హద్నూర్ నుంచి గుంజోటి వరకు సుమారు 3 కిలో మీటర్ల రోడ్డును వేశారు. నిధుల కొరత ఉండడంతో ఉపాధి నిధులతో రోడ్డు పనులు చేపట్టారు. మట్టి రోడ్డుపై కంకర వేసి రోడ్డును వేశారు. రోడ్డు బాగు కావడంతో అప్పట్లో ఆర్టీసీ అధికారులు గుంజోటి, రాంతీర్థ్, వడ్డి మీదుగా బీదర్ బస్సును కూడా నడిపారు. అయితే కొంత కాలం తరవాత రోడ్డు పాడైపోవడంతో ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేశారు. గుంజోటి గ్రామంలో నెలకొన్న రాజకీయాలతో గ్రామానికి గల రోడ్డు బీటీకి నోచుకోక పోగా కనీసం మరమ్మతులకూ దిక్కులేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు బాగు చేయాలని గ్రామానికి వచ్చిన అధికారులు, నాయకులకు ఎన్నిమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నా తమ గ్రామానికి మాత్రం రోడ్డు సౌకర్యం కల్పించడం లేదని గుంజోటి ఎంపీటీసీ సభ్యురాలు బస్వలీల, సర్పంచ్ నాగిశెట్టి పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరినా ఫలితంగా లేకుండా పోయింది. గ్రామానికి గల రోడ్డు అధ్వానంగా మారి రాకపోకలు నిలిచిపోవడంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హద్నూర్ నుంచి రాంతీర్థ్ మీదుగా గుంజోటికి చుట్టు తిరిగి వెళ్ల వలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టు తిరిగి వెళ్లడం వలన డబ్బు వృథా కావడమే కాకుండా సమయం కూడా వృథా అవుతుందని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా చదువుకునేందుకు జహీరాబాద్ వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని గ్రామానికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేసి బీటీగా మార్చాలని వారు కోరుతున్నారు.

ప్రతిపాదనలు ఏమీ పంపలేదు

హద్నూర్–గుంజోటి రోడ్డును బీటీగా మార్చాలనే ప్రతి పాదనలు ఏమీ లేవు. నేను ఇటీవలే మండలానికి ఏఈగా వచ్చాను. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాను.

– సిద్ధిక్, పంచాయతీరాజ్ ఏఈ, న్యాల్‌కల్

చుట్టూ తిరిగి వెళ్తున్నాం



రోడ్డు బాగా లేకపోవడంతో రోడ్డు గుండా రాకపోకలు బంద్ అయ్యాయి. విధిలేని పరిస్థితుల్లో రాంతీర్థ్ మీదుగా చుట్టు తిరిగి గ్రామానికి వెళ్లుతున్నాం. రోడ్డును బాగు చేయించాలని అధికారులు, నాయకులకు ఎన్ని మార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

– ఈరన్న, గుంజోటి

అంగన్‌వాడీ కార్యకర్తలకు 'యోగా'పై శిక్షణ

జహీరాబాద్: అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్న కార్యకర్తకు యోగా, ధ్యానం తరగతులను నిర్వహించారు. బుధవారం జహీరాబాద్‌లోని వ్యవసాయ క్షేత్రంలో యోగాపై శిక్షణ ఇచ్చారు. చెన్నైకి చెందిన శిక్షకురాలు కామాక్షి శిక్షణ ఇచ్చారు. ప్రతి నిత్యం యోగతో పాటు ధ్యానం చేయాలని సూచించారు. జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంగం మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు యోగాభ్యాసం చేయించారు. దీనిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ సుభద్ర, సూపర్‌వైజర్లు శ్యామల, అంజమ్మ, శైలజజోషి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఝరాసంగంరూరల్(జహీరాబాద్): మండల కేంద్రంలోని సంగమేశ్వర్ డీఈడీ కళాశాలలో హార్ట్‌ఫుల్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు యోగా, ధ్యానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. బుధవారం ఝరాసంగం రాయికోడ్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థకు చెందిన శిక్షకురాలు అరుణ యోగ, ధ్యానంపై తరగతులు నిర్వహించి శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..



యోగా ప్రాధాన్యత గురించి వివరిస్తున్న కామాక్షి

ఆరోగ్యం బాగుంటేనే సంతోషంగా ఉండటంతో పాటు ఆయువు పెరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మానసిక ఒత్తిళ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం అవసరమన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఈ మూడు రోజులు పాల్గొని ధ్యానం, యోగాపై పట్టు సాధించి చిన్నారులకు ఇప్పటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకునేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ సంస్థ సభ్యులు శ్రీశైలం, రాము, విశ్వనాథం, కళాశాల ప్రిన్స్‌పాల్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బాగారెడ్డి స్టేడియంలో సౌకర్యాలు కరువు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో సౌకర్యాలు కరువైయ్యాయి.



స్టేడియం నిత్యం ఆటగాళ్లతో రద్దీగా ఉంటుంది. నీరు, నీడ సౌకర్యం లేదు. స్టేడియంలో ప్రేక్షకులు కూర్చునేందుకు నిర్మించిన నిర్మాణాలు గోడలు దెబ్బతిన్నాయి. రాత్రి పూట నిర్వహించే క్రీడల కోసం సరిపడేంతగా విద్యుత్ దీపాలు లేవు. చెత్త పేరుకుపోతుంది. ఇకనైనా అధికారులు స్టేడియం అభివృద్ధి గురించి పట్టించుకోవాల్సి ఉంది

–సంపత్‌కుమార్, జహీరాబాద్



వెండితెర



హలో: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
ఎంపీఏ: మహేశ్వరీ
(11.30, 2.30, 6.30; 9.30)
టైగర్ జిందాబాద్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
ఇది నీ నా మన ప్రేమకథ:
అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

ఏసుమార్గం అనుసరణీయం

ఎమ్మెల్యే గీతారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గీతారెడ్డి

కోహీర్(జహీరాబాద్): ప్రేమ, త్యాగనిరతికి ప్రతీకైన ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని జహీరాబాద్ ఎమ్మెల్యే గీతారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మనియార్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి దావీదు జీవితచరిత్ర నాటకాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తాను సికింద్రా బాద్‌లోని సెయింట్ ఆంథోని పాఠశాలలో చదివానని ఏసుప్రభు జీవితచరిత్ర గురించి బాగా తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని క్రైస్తవులకు సైతం సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. నాటకం ప్రదర్శించిన పాత్రధారులకు, నాటకం నేర్పిన మాస్టర్‌ను, సంఘకాపరికి ఆమె అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రాందాస్, ఎంపీటీసీ జగన్నాథ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల మానవ వనరుల కేంద్రం ఆవరణలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి శ్యామయ్య, మండల అధ్యక్షుడు వెంకట్‌రావ్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

ఝరాసంగంరూరల్(జహీరాబాద్): మండలంలో టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన 2018 క్యాలెండర్లను ఆవిష్కరించారు. బుధవారం ఝరాసంగంలోని కుప్పానగర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్, రషీద్, నర్సింహులు, వెంకట్రావ్ పాల్గొన్నారు.

చెరుకు పూల సోయగం



జహీరాబాద్ టౌన్: సీజన్ ప్రకారం రకరకాల మొక్కలు, చెట్లు రంగు రంగుల పూలను పూస్తాయి. జహీరాబాద్ ప్రాంతంలో అధిక విస్తీర్ణంలో చెరకు పంట సాగవుతుంది. మిగతా మొక్కలు, చెట్ల మాదిరిగా చెరకు గడలకు కూడా పూలు పూస్తాయి. ప్రస్తుతం చెరకు సీజన్ కావడంతో పచ్చని ఆకులపైన తెల్ల తెలని పూలు విరగబూస్తున్నాయి. రహదారి పొడుగున ఉన్న చెరకు తోటలు తెల్లని పూల బంతులతో ఆకట్టుకుంటున్నాయి. పచ్చని ఆకులపై తెల్ల తెల్ల పూలు రోడ్డు గుండా వెళ్లే ప్రకృతి ప్రియులను ఆహ్లాదపరుస్తున్నాయి.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



నివాళులు అర్పిస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

జహీరాబాద్ టౌన్: సావిత్రిబాయి పూలే జయంతిని వేడుకలను బుధవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీమాణిక్‌ప్రభు పాఠశాలలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రీబాయి పూలేకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు సుధీర్ బండారీ మాట్లాడుతూ.. మహిళల అక్షరాస్యతకు ఆమె ఎంతగానో కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విశ్వనాథ్ యాదవ్, నాయకులు అశోక్ పాటిల్, గాజుల నాగేందర్, బక్కన్న, అరుణ్ కుమార్, మొగులయ్య, సాయి ఓంకార్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దిలీప్ కుమార్, నాయకులు సంజీవులు, రాములు, త్రిమూర్తి, నరేన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక కార్యక్రమంలో జయంతి వేడులకను నిర్వహించారు.

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బీసీసేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఝరాసంగంలో పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 11 మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాంచెందర్ బీంవంశీ, బీసీ సేన తాలుకా అధ్యక్షుడు పి.నారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు క్రాంతిజ్యోతి సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. కోహీర్ ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్ శంకర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డైస్ పరిశీలకులు కుమారస్వామి, ఎంపీటీసీ భానుశ్రీ, ఉపాధ్యాయులు తుకారాం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్):మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుదీప్, లెక్చరర్లు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

–టీజేఏసీ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్ర

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీజేఏసీ జహీరాబాద్ డివిజన్ చైర్మన్ మొగుడంపల్లి ఆశప్ప ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో రైతు అధ్యయన యాత్రలో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు రైతు అధ్యయన యాత్ర చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శిరోమణి, మండల చైర్మెన్ గోపాల్‌రెడ్డి, కో ఆర్డినేటర్ వెంకటేష్, సభ్యులు నారాయణ, రాములు, రత్నం, మాణ్యమ్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేటి నుంచి సమస్యలపై సర్వే

జహీరాబాద్ టౌన్: పట్టణంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొనేందుకు టీమాస్ ఆధ్వర్యంలో గురువారం నుంచి సర్వే చేపడుతున్నట్లు బృందం సభ్యుడు మహిపాల్ తెలిపారు. పట్టణంలోని ఒకటో వార్డులోని మాణిక్‌ప్రభు వీధి నుంచి సర్వే ప్రారంభమవుతుందన్నారు. మరుగుదొడ్లు, ఇళ్ల స్థలాలు, మురికి కాలువలు, అర్హులైన వారికి పింఛన్, రేషన్ కార్డులు తదితర సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకుంటామన్నారు. సర్వే బృందంలో ఐదారు మంది సభ్యులు ఉంటారని చెప్పారు.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ

న్యాల్‌కల్(జహీరాబాద్): స్థానిక ఇందిరక్రాంతిపథం కార్యాలయంలో కొనసాగుతున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఎంపీడీఓ లక్ష్మీబాయి బుధవారం సందర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించేందుకు ఎస్‌సీ గత నెలలో న్యాల్‌కల్‌లో ఎంఎస్‌డీపీ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అందులో మైనార్టీ యువతులకు కుట్టు, అల్లికలపై శిక్షణా ఇస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ లక్ష్మీబాయి అక్కడ నేర్పుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణా పూర్తయిన అనంతరం యువతులకు స్వయం ఉపాధి కింద షాప్ పెట్టుకునేందుకు రుణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ

డాక్టర్ శ్రీధర్
అంశం: వ్యాధుల సర్వే
మండల వైద్యాధికారి, కోహీర్



కోహీర్(జహీరాబాద్):

సాక్షి: అసంక్రమిత వ్యాధుల సర్వే ఎవరు చేపడుతున్నారు?

వైద్యాధికారి: అసంక్రమితవ్యాధుల నిర్ధారణ సర్వేను పైలెట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ చేపట్టింది.

సాక్షి: ఏయే జిల్లాల్లో సర్వే నిర్వహిస్తున్నారు?

వైద్యాధికారి: సిద్దిపేట, సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి జిల్లాలో ఈ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

సాక్షి: మండలంలో సర్వే ఎప్పుడు చేపడుతున్నారు?

వైద్యాధికారి: కోహీర్ మండలంలో ఈ నెల 8న చేపట్టి ఫిబ్రవరి నెలాఖరు వరకు సర్వేను పూర్తి చేస్తాము.

సాక్షి: అసంక్రమితవ్యాధులు అంటే ఏమిటి?

వైద్యాధికారి: రక్తపోటు, చక్కెరవ్యాధి, స్థూలకాయం, క్యాన్సర్ వీటిని అసంక్రమితవ్యాధులు అంటారు.

సాక్షి: వైద్య పరీక్షలు ఎవరికి నిర్వహిస్తారు?

వైద్యాధికారి: సర్వేలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి పరీక్షలు నిర్వహిస్తాము. జాబితా తయారు చేశాము.

సాక్షి: వ్యాధులను గుర్తింపు వల్ల ప్రయోజనం ఏమిటి?

వైద్యాధికారి: వ్యాధులను ముందుగా గుర్తించడంవల్ల అదుపులో ఉంచడానికి అవకాశం ఉంటుంది. తద్వారా పక్షవాతం, గుండెపోటు రాకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయడానికి అవకాశం ఉంటుంది.

సాక్షి: గుర్తించిన రోగులను ఏమి చేస్తారు?

వైద్యాధికారి: అవసరమైన మందులను వారికి ఉచితంగా పంపిణీ చేస్తాం. అవసరమైతే పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేస్తాము.

సాక్షి: సర్వే విజయవంతానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

వైద్యాధికారి: సర్వేను విజయవంతం చేయడానికి ఇదివరకే ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు అవగాహన కల్పించి తగు సూచనలు, సలహాలు ఇచ్చాము. ఈ నెల 7న ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తాము.

సాక్షి: సర్వే కోసం ఎవరిని నియమించారు?

వైద్యాధికారి: సర్వే నిర్వహించడానికి ఒక్కో బృందంలో ఆరుగురు ఏఎన్ఎంల చొప్పున రెండు బృందాలను ఏర్పాటు చేశాము. ఒక్కోరోజు వారు 1000 మందికి పరీక్షలు నిర్వహిస్తారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

సాక్షి సంగారెడ్డి
మన అందోల్
గురువారం | జనవరి | 4 | 2018

రోడ్లపైనే మురుగు నీరు



మునిపల్లి(అందోల్): మండలంలోని ఖమ్మంపల్లి మైనార్టీ కాలనీలో మురికి నీరు రోడ్లపైనే పారుతోంది. మురికి కాలువలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మైనార్టీ కాలనీలో మురికి కాలువలు, అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్: 84650 19333

న్యూస్ బాక్స్

కోర్పోల్‌లో గ్రామ సభ

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని కోర్పోల్‌లో బుధవారం సర్పంచ్ కలాలి సావిత్రి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించేందుకు గాను తీర్మానం చేశారు. ప్రధానంగా స్వచ్ఛ భారత్‌మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారు నిర్మించుకోవాలని సూచించారు. ఒకవేళ నిర్మించుకునేందుకు ఇబ్బందులు ఉంటే తామే నిర్మించి ఇస్తామని సర్పంచ్ తెలిపారు. అనంతరం పలు అభివృద్ధి పనులు చేసేందుకు గాను తీర్మాణం చేశారు.

సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి



కార్మికులకు రిక్షాలను అందజేసిన దృశ్యం

రాయికోడ్(అందోల్): స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు కృషి చేస్తున్నట్లు హస్నాబాద్ సర్పంచ్ సమ్మమ్మ, స్థానిక నాయకులు సలీమ్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్‌లో భాగంగా అందజేసిన చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించారు.

జోగిపేటలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ



జోగిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): జోగిపేట నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 ర్యాలీని బుధవారం పట్టణంలో నిర్వహించారు. ఈ ర్యాలీని చైర్‌పర్సన్ కవిత సురేందర్‌గౌడ్, కమిషనర్ అంబాదాస్ రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ ర్యాలీ బసవేశ్వర విగ్రహం, గౌని చౌరస్తా, పోచమ్మ దేవాలయం మీదుగా కొనసాగింది. 500 మంది వరకు విద్యార్థులతో పాటు వైస్‌చైర్మన్ రాములు, కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్, మెప్మా అధికారి బిక్షపతి, ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

పిల్లలకు.. ఇవేం తిప్పలు?



బయటకు వెళ్లి ప్లేట్లు కడుక్కొని వస్తున్న విద్యార్థులు

కన్‌సాన్‌పల్లి పాఠశాల

మినీట్యాంకు వద్ద ప్లేట్లు కడుగుతున్న విద్యార్థులు

వృథాగా ట్యాంకు

- ఎంగిలి గిన్నెలతో పాఠశాల బయటకు వెళ్లాల్సిందే
- ప్రత్యేక అవసరాలకూ ఇబ్బందే
- ఎంపీపీ స్వగ్రామంలో దుస్థితి
- కన్‌సాన్‌పల్లి బడిలో విద్యార్థులకు తప్పని ఇక్కట్లు

జోగిపేట(అందోల్): స్కూల్ చెంతనే వాటర్ ట్యాంకు ఉన్నా విద్యార్థులకు మంచినీటి కోసం ఇబ్బందులు తప్పడంలేదు. విద్యార్థులు ఎంగిలి గిన్నెలతోనే ఊర్లో ఉన్న మినీ ట్యాంకర్ వద్దకు వెళ్లి పాత్రలను కడిగి నీటిని తాగుతున్నారు. అందోలు మండలం కన్‌సాన్‌పల్లి గ్రామంలోని పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో ఒకే కాంపౌండ్‌లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ రెండు పాఠశాలల్లో కలిసి సుమారుగా 300 వరకు విద్యార్థులు ఉన్నారు. పాఠశాల ఆవరణలోనే ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకు కూడా ఉంది. పాఠశాలలో నీటి సౌకర్యం లేక విద్యార్థులు మధ్యాహ్న భోజనం తర్వాత తాగేందుకు, ప్లేట్లు కడుక్కునేందుకు నీళ్ల లేకపోవడంతో పాఠశాలకు దూరంగా ఉన్న మినీ వాటర్ ట్యాంకు వద్దకు ఎంగిలి చేతులతోనే పరుగులు తీస్తున్నారు. ఎంపీపీ అధ్యక్షురాలి స్వగ్రామంలోని పాఠశాలలో విద్యార్థులు నీటి ఎద్దడిని ఎదుర్కొంటుడటం విమర్శలకు తావిస్తోంది.

ప్రత్యేక అవసరాలకూ ఇబ్బందే..

ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలు టాయ్‌లెట్‌కు వెళ్లాలంటే నీటి ఎద్దడి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లకు వెళ్లి ప్రత్యేక అవసరాలు తీర్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీంతో బాలికల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బాలురు మూత్ర విసర్జనకు పెద్దగా ఇబ్బందులు లేకున్నా బాలికలకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కార్యాలయ అవసరాలకు పాఠశాల సిబ్బంది ఒక బిందెడు నీటిని మాత్రమే బయటి నుంచి తీసుకువస్తున్నారు. టాయ్‌లెట్లకు సరిపడా నీరు లేకపోవడంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లక తప్పడం లేదు.

నీరు లేక ఇబ్బంది పడుతున్నాం



పాఠశాలలో నీటి వసతి లేకపోవడం వల్ల బయటకు వెళ్లి మినీ ట్యాంకు వద్ద ప్లేట్లు, చేతులు కడుక్కుంటున్నాం. కొందరు ఇంటి నుంచి బాటిల్‌లో తెచ్చుకున్న నీటినే తాగుతుండగా, మిగతావారు మినీట్యాంకు వద్దనే తాగాల్సివస్తోంది. టాయ్‌లెట్‌లలో కూడా నీరు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. పాఠశాలలో నీటి ఎద్దడిని తీర్చేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. – శివలీల, విద్యార్థిని

భగీరథ పైప్‌లైన్ తవ్వకాలతోనే ఇబ్బందులు



ప్రస్తుతం పాఠశాలలో మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాల నుంచి బయటకు వెళ్లి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఈ విషయమై గ్రామ పెద్దల దృష్టికి తీసుకువచ్చాము. ఉన్నత పాఠశాలలో 172 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. తొందరగానే ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ పెద్దలకు సూచించాము. – సిద్దేశ్వర్, టీచర్, కన్‌సాన్‌పల్లి

పేదలను ఆదుకునేందుకే కల్యాణలక్ష్మి

- అందోలు ఎమ్మెల్యే పి.బాబూమోహన్
- రూ.35.75 లక్షల చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న బాబూమోహన్

జోగిపేట(అందోల్): పేద కుటుంబాలను ఆదుకోవడానికే ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరుస్తోందని అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్ అన్నారు. బుధవారం అందోలు గెస్ట్‌హౌస్‌లో అందోలు, అల్లాదుర్గం మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీలకు షాదీముబారక్, బీసీలకు కళ్యాణలక్ష్మిల పేరిట ప్రభుత్వం రూ.75వేల చొప్పున మంజూరు చేస్తోందన్నారు. కేసీఆర్ ఈ పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి వేలాది పేద కుటుంబాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. అందోలు మండలానికి చెందిన 23 మందికి, అల్లాదుర్గంనకు చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ.38.75 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.3 లక్షల చెక్కు అందజేత

జోగిపేట పట్టణానికి చెందిన రెడ్డిపల్లి నాగభూషణం అనారోగ్యానికి గురికావడంతో ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 3లక్షల చెక్కును, తాద్మన్నూర్ గ్రామానికి చెందిన అజీముద్దీన్‌కు రూ.32 వేల చెక్కులను ఎమ్మెల్యే పి.బాబూమోహన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ నాగభూషణం, ఆత్మకమిటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, తహసీల్దారు నాగేశ్వరరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు, వెంకటేశం, యువత విభాగం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బడిలో సౌకర్యాలు కల్పించండి



రాయికోడ్(అందోల్): మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ఇక్కట్లు తప్పడం లేదు. తరగతి గదుల కొరతతో సమస్యలు ఎదురవుతున్నాయి. సరిపడా ఉపాధ్యాయులు లేక బోధన కుంటుపడుతోంది. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి. – వీరప్ప, మామిడిపల్లి

వెండితెర



ఎంసీప
వెంకటేశ్వర 70 ఎంఎం
11.15, 2.15, 6.15, 9.15

ఇదేం చిత్తశుద్ధి?



పుల్‌కల్(అందోల్): అసలే విద్యుత్ తీగలు.. ఏ మాత్రం తేడా వచ్చినా ప్రాణాలకే ముప్పు.. మండల పరిధిలోని మంతూర్ శివారులో గత మూడేళ్లుగా విద్యుత్ వైర్లు తెగిపడితే వాటిని చుట్టి స్తంభానికి కట్టారు. నేలకు అనేలా ఉన్న వైర్లను కూడా సరిచేయలేదు. దీంతో అక్కడే వ్యవసాయ భూముల్లో పనులు చేసుకునే రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సివస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జోగిపేటలో టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జోగిపేట(అందోల్): టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు చంద్రప్రకాశ్, కార్యదర్శి సాయిలు, జిల్లా కౌన్సిలర్ రమేశ్‌గౌడ్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పునరావాస లబ్ధిదారుడి బైండోవర్

రాయికోడ్(అందోల్): గుడుంబా విక్రయాన్ని మాని ప్రభుత్వ ఆర్థిక సహాయం ద్వారా పునరావాసం పొందిన మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన అడివయ్యను తహసీల్దార్ ప్రభులు సమక్షంలో ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అడివయ్య గతంలో గుడుంబా విక్రయిస్తూ జీవనం కొనసాగించేవాడన్నారు. ప్రభుత్వం గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడివయ్యకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించి పునరావాసం కల్పించిందన్నారు. ఆర్థిక సహాయం అందించడానికి ముందు బైండోవర్ చేశామన్నారు. బైండోవర్ గడువు పూర్తయినందున తాజాగా రెండోసారి బైండోవర్ చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ విష్ణువర్ధన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ దశరథ్ ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలి

రాయికోడ్(అందోల్): స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో పాటు ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరై నిర్మాణ దశలో ఉన్న 450 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీడీఓ స్టైవెన్‌నీల్ ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. మండలకేంద్రం రాయికోడ్‌లోని ఎంపీపీ సమావేశ మందిరంలో బుధవారం మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో ఈజీఎస్ ఏపీఓ శాహెద్,ఈసీ విష్ణువర్ధన్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



మోడల్‌స్కూల్‌లో సావిత్రీబాయి జయంతిపూలే వేడుకలు



బహుజన సేన ఆధ్వర్యంలో..

మునిపల్లి(అందోల్): సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డితో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. బుధవారం మండలంలోని మునిపల్లి మోడల్ స్కూల్‌తో పాటు చీలపల్లి, బుదేరా, మల్లికార్జునపల్లి, తాటిపల్లి, కంకోల్, ఖమ్మంపల్లితో పాటు ఆయా పాఠశాలలో శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటిలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. పదో తరగతిలో పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను రమేశ్‌గౌడ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు రమేశ్‌గౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు ఖమ్రోద్దీన్, యాదగిరి,ప్రవీణ్‌కుమార్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మంతూర్ గ్రామంలో...

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని మంతూర్‌లో బహుజన సేన ఆధ్వర్యంలో సావిత్రీబాయి జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బహుజన సేన ప్రధానకార్యదర్శి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలలోని మహిళలను అక్షరాస్యులుగా చేయడం కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

వాకింగా.. అయితే జర భద్రం

- ఎన్టీఆర్ స్టేడియంలో పాములు
- పది రోజుల్లో రెండింటిని చంపేసిన స్థానికులు



జోగిపేట గ్రౌండ్‌లో ఇటీవల చంపివేసిన పాము(ఫైల్)

జోగిపేట(అందోల్): జోగిపేట ఎన్టీఆర్ స్టేడియంలో పాములు సంచరిస్తున్నాయి. పది రోజుల్లోనే రెండు పెద్ద పాములు క్రీడామైదానంలో సంచరిస్తుండగా చూసిన క్రీడాకారులు వాటిని చంపివేశారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణానికి చెందిన మహిళలు, వృద్ధులు, క్రీడాకారులు, యువకులు గ్రౌండ్ చుట్టూ వాకింగ్ చేస్తున్నారు. మంగళవారం పెద్ద త్రాచు పామును గుర్తించి అక్కడే చంపివేశారు. వారం, పది రోజుల క్రితం కూడా పాము కనిపించడంతో చంపేశారు. మైదానంలోని ఈశాన్య ప్రాంతంలో ఏపుగా పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు వస్తున్నట్లు పలువురు స్థానికులు తెలిపారు. పాలకేంద్రం వెనక భాగంలో, మరియు గ్రౌండ్ ఈశాన్యంలో పిచ్చి మొక్కలు బాగా పెరిగాయి. మైదానానికి అవతలి వైపున కూడా పెద్ద ఎత్తున ముళ్ల పొదలు ఉన్నాయి. స్థానికులు ఉదయం 5.30 గంటల నుంచే వాకింగ్ చేస్తారు. సాయంత్రం, 6 గంటల నుంచి 7.30 వరకు కూడా పట్టణవాసులు వాకింగ్ చేస్తారు. శీతాకాలం కావడంతో తొందరగా చీకటి అవుతుంది. దీంతో కింద ఏమి ఉందో కనిపించని పరిస్థితి ఉంటుంది కాబట్టి క్రీడాకారులు, నడక కోసం వచ్చేవారికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. కాబట్టి పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవలిసిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా స్థానికులు జాగ్రత్తగా ఉండాలని పలువురు హెచ్చరిస్తున్నారు.

Zone Guide

నేడు బుదేరాలో గ్రామ సభ

మునిపల్లి(అందోల్): ఈ నెల 4న మండలంలోని బుదేరాలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన ఐదు అంశాలపై గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ తెలిపారు. బుధవారం బుదేరాలో ఆయన మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటలకు బుదేరాలో గ్రామసభ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ జ్యోతికమిటీ చైర్మెన్, సభ్యులు, డ్వాక్రా గ్రూపు సంఘం సభ్యులు హాజరు కావాలని కోరారు.

ధ్యానం ద్వారా ఒత్తిడికి చెక్

జోగిపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్గనైజర్ లక్ష్మి

జోగిపేట(అందోల్): ధ్యానం ద్వారా ఒత్తిడులు తగ్గుతాయని హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణా శిబిరం ఆర్గనైజర్ డి.లక్ష్మి అన్నారు. బుధవారం జోగిపేటలోని ముదిరాజ్ సంఘంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ధ్యానంపై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకాగ్రత కూడా పెరుగుతుందని, మనస్సు ప్రశాంతత ఉంటుందన్నారు. ధ్యానం చేయడం వల్ల మనం సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సీడీపీఓ జయమ్మ, సూపర్‌వైజర్ అక్తర్ ఖాతూన్, హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ కేంద్రానికి సంబంధించిన బి.సుబ్రహ్మణ్యం, వి.మధుసూదన్‌రెడ్డి, వి.పద్మ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీకాంత్, సీఈఓ
అంశం: ధాన్యం కొనుగోలు
పీఏసీఎస్, ఖాదిరాబాద్



వట్‌పల్లి(అందోల్):

సాక్షి: ఖరీఫ్‌లో మండలంలో వరి కొనుగోలు కేంద్రం ద్వారా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు?

సీఈఓ: మండలంలోని ఖాదిరాబాద్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం ద్వారా 1,867 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశాం.

సాక్షి: ఎంత మంది రైతులు ధాన్యాన్ని విక్రయించారు?

సీఈఓ: 37 మంది రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించారు.

సాక్షి: ధాన్యం అమ్మిన రైతులందరికి డబ్బులు చెల్లించారా?

సీఈఓ: విక్రయించిన 72 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశాం. 37 మంది రైతులకు రూ. 29,68,212 చెల్లించాం.

సాక్షి: ఏ ధరకు వరిని కొనుగోలు చేశారు?

సీఈఓ: ప్రభుత్వ మద్దతు ధర రూ.1590కి కొనుగోలు చేశాం.

సాక్షి: ఖరీఫ్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి ఎంతమొత్తంలో తరుగు లెక్కలోకి తీసుకున్నారు?

సీఈఓ: 40 కిలోల బ్యాగుపై అదనంగా ఒక కిలో ధాన్యం బరువును తరుగు కింద తూకం చేశాం.

సాక్షి: రబీ పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందా?

సీఈఓ: ప్రభుత్వం ఇంకా మద్దతు ధరను ప్రకటించలేదు.

సాక్షి: రైతులు ధాన్యాన్ని మార్కెటింగ్ చేసుకునేటప్పుడు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

సీఈఓ: రైతులు తమ ధాన్యాన్ని 15 శాతం కంటే తక్కువగా ఉండేటట్లు, ధాన్యంలో చెత్తా, చెదారం లేకుండా చూసుకొని మార్కెట్‌కు తరలిస్తే మద్దతు ధరను పొందగలుగుతారు.



ఇది మాయికోడ్ రోడ్డు..!



మనూరు(నారాయణఖేడ్): మనూరు నుంచి మాయికోడ్‌కు వెళ్లే రోడ్డు దుస్థితి ఇది. రోడ్డు పూర్తిగా ఛిద్రం అవడంతో వాహన దారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతలు చేపట్టాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

భళా..'ఎన్‌ఎస్‌ఎస్'

- సమాజ సేవలో కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు
- శ్రమదానంతో సమస్యలు పరిష్కారం
- భీంరా రోడ్డుకు గండి పూడ్చడంతో తొలగిన ప్రయాణికుల ఇబ్బందులు



భీంరా రోడ్డుకు పడిన గండి పూడుస్తున్న విద్యార్థులు

కంగ్టి(నారాయణఖేడ్): ప్రభుత్వమే పనులు చేయాలని ఎదురు చూడకుండా, తమ పరిధిలోని సమస్యలను శ్రమదానంతో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నారు కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు. భీంరా గ్రామం గుండా వెళ్లే కంగ్టి నుంచి కర్ణాటక రాష్ట్రానికి కలిపే సరిహద్దు రోడ్డు 2016 సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షానికి కొట్టుకొని పోయి గండ్లు పడ్డాయి. 15 నెలలుగా ఆ సమస్యను ఎవరూ పట్టించుకోక పోవడంతో ఇటీవలి వర్షాలకు రోడ్డు ఇంకా ప్రమాదకరంగా మారింది. ఆ రోడ్డును బాగు చేయడానికి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నడుం బిగించారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లెక్చరర్ గీతారాణి మార్గదర్శనంలో శ్రమదానం చేసి రోడ్డుకు పడ్డ గండి మూసివేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.

ముకుందతండాలోను...

రెండు, మూడు ఏళ్లుగా విద్యార్థులు ప్రతీ సంవత్సరం దాదాపు వారం రోజుల పాటు ముకుందతండాలో సేవా కార్యాక్రమాలు చేపడుతున్నారు. గత ఫిబ్రవరిలో నగదు రహిత కొనుగోళ్లు, బ్యాంకు వ్యవహారాలపై తండా వాసులకు అవగాహన కల్పించారు. ఇంతే కాకుండా తండాలో వెటర్నరీ వైద్య శిబిరం, పోలీసులతో చట్టాలపై అవగాహన, బాల్యవివాహాల నిషేదం తదితర అంశాలపై స్థానికులకు చైతన్యం కల్పించే పలు కార్యక్రమాలను చేపట్టారు. ఇంతే కాకుండా స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా రోడ్లను, మురుగు కాల్వలను శుభ్రం చేయడం, తాగునీటి వనరుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం తదితర చర్యలు చేపట్టారు.

సంతృప్తినిచ్చింది..



ప్రజలకు సేవ చేయాలనే భావంతో శ్రమదానం చేశాం. నాతో పాటు మా తోటి మిత్రులందరం కలిసి శ్రమదానం చేసి రోడ్డుపై పడ్డ గండిని పూడ్చివేశాం. ఈ కార్యక్రమం సంతృప్తినిచ్చింది.

–బాలాజీ, మొదటి సంవత్సరం

అధ్యాపకుల ప్రోత్సాహంతో..



కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతో తండాలో పలు ప్రజోపకరా పనులను చేపట్టాం. పని చేస్తున్నప్పుడు ఎంతో సంతోషం కలిగింది. పది మందికి పనికి వచ్చే మంచి పని చేస్తున్నామనే తృప్తి కలిగింది.

–ఆకాష్, సీఈసీ, రెండో సంవత్సరం

విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా..



కళాశాలలోని ఎస్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆసకికి అనుగుణంగా పనులు నిర్వహిస్తున్నాం. సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్, సిబ్బంది సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం.

–గీతారాణీ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్

న్యూస్ బాక్స్

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని షిర్డి సాయిబాబ ఆలయ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవీందర్‌నాయక్, చెన్‌బసప్ప పాల్గొన్నారు.

పాదయాత్ర చేసిన భక్తులకు సన్మానం

తిరుపతికి పాదయాత్రగా వెళ్లి వచ్చిన 19 మంది భక్తులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి నారాయణఖేడ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గత నెల 29న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలకు భక్తులు పాదయాత్రగా వెళ్లారు. ఆదే రోజు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

హీరూసింగ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండపరిషత్తు కార్యాలయంలో పనిచేస్తూ మరణించిన వాచ్‌మెన్ హీరూసింగ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పంచాయతీరాజ్ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చామకూర అంబదాస్, కార్యదర్శి తిరుమలేష్, బాధ్యులు శ్రీనివాస్, అంజయ్య, సిరాజ్ కోరారు.

బిల్లులు చెల్లించడం లేదని ఫిర్యాదు

మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని మాయికోడ్‌లో స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు అందడంలేదని పలువురు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీలక్ష్మీగణపతి, జడ్పీటీసీ నిరంజన్, ఎంపీడీఓ షాజీలోద్దీన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తస్పందించిన ఎంపీడీఓ షాజీలోద్దీన్ త్వరలోనే బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బస్టాండ్ ఆవరణలో శ్రమదానం



శ్రమదానం చేస్తున్న పోలీసులు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్టీసీ బస్టాండ్‌లో పోలీసులు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు బుధవారం శ్రమదానం నిర్వహించారు. ఇన్నాళ్లూ బస్టాండ్‌లోకి పూర్తి స్థాయిలో బస్సులు వాడకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో బస్టాండ్ ఆవరణ అంతా పిచ్చిమొక్కలు, చెత్తా చెదారంతో నిండిపోయింది. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకున్న చర్యల్లో భాగంగా వివిధ సెంటర్లలో బస్సులు నిలపవద్దని, అన్ని బస్సులు బస్టాండ్ నుంచే రాకపోకలు సాగించాలని పోలీసులు ఆర్టీసీ సిబ్బంది, అధికారులతో సమావేశమయ్యి సూచించారు. దీంతో బస్సులన్నీ బస్టాండ్ నుంచే రాకపోకలు సాగిస్తున్నాయి. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ నరేందర్, డీఎం విజయ్‌కుమార్, ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, పోలీసు సిబ్బంది, ప్రైవేటు వాహనాల డ్రైవర్లు శ్రమదానం చేసి బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రం చేశారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామజ్యోతి కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పనిచేయాలని సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ దేవయ్య సూచించారు. బుధవారం పరిషత్ కార్యాలయంలో మార్డీ పంచాయతీ పరిధిలోని కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

లోకల్ వాయిస్

సింగూరు నీటిని కిందికి వదలొద్దు



మనూరు(నారాయణఖేడ్): యాసంగి పంటల కోసం సింగూర్ ప్రాజెక్టు నుంచి నీరు దిగువకు విడుదల చెయవద్దు. వదిలితే ప్రాజెక్టకు ఎగువన ఉన్న మనూరు, నాగల్‌గిద్ద మండలంలోని సాగు నీరు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతాయి. ఇప్పటికే నది తీరం వెంట వేసిన చెరుకు రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు సింగూరు నీరు దిగువకు వదలడం దారుణం.

–ఈశ్వరప్ప, బీజేపీ మండల కన్వీనర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఖాకీ
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : కేరాఫ్ సూర్య
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
ఖాకీ
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై హర్షం

నారాయణఖేడ్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియామకంపై స్థానిక టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు రవీందర్‌నాయక్, అమ్రానాయక్, మాణిక్యం, నాగ్‌శెట్టి, మాణిక్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్‌లు మాట్లాడుతూ ఎర్రోళ్ళ శ్రీనివాస్ నియామకంపై సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు

నారాయణఖేడ్: పట్టణంలో పలువురు వాహనదారులకు ఎస్ఐ నరేందర్ బుధవారం డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన పక్షంలో కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

26లోగా వందశాతం మరుగుదొడ్లు

నారాయణఖేడ్: ఈ నెల 26 లోగా తుక్కపల్లిలో వందశాతం వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని సర్పంచ్ పరమేశ్వర్ చెప్పారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ..గ్రామానికి 385 మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో 250 పూర్తయ్యాయన్నారు. లబ్ధిదారులకు రూ.11 లక్షల బిల్లులు చెల్లించామన్నారు. ఇంకా రూ.18లక్షలు విడుదల కావాల్సి ఉందన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అరవింద్, టీఏ వెంకట్రామిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

వారంలోగా నిర్మించుకోండి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మేజర్ గ్రామ పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైన వారు వెంటనే నిర్మాణాలు పూర్తిచేసుకోవలని ఈఓ వాసంతి సూచించారు. వారం రోజుల్లో నిర్మాణాలన్నీ పూర్తి కావాలని, లేని పక్షంలో రేషన్ కార్డులు, పింఛన్, రద్దు చేస్తామన్నారు. మరుగుదొడ్లు పూర్తి చేసుకున్న వారు ఫోటో క్యాప్చరింగ్ చేయించుకోవాలని సూచించారు.



క్రీడా సామగ్రి.. పంపిణీ..

నారాయణఖేడ్: మండలంలోని జూకల్ తండా పాఠశాలలో బుధవారం సాధన సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ కో ఆర్డినేటర్ ఎస్.రాజు మాట్లాడుతూ..సంస్థ ఆధ్వర్యంలో 10 పాఠశాలలకు ఆట వస్తువులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, సర్పంచ్ బుజ్జిబాయి దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

నారాయణఖేడ్: మహారాష్ట్రలోని కోరేగావ్‌లో దళితులపై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్‌లో బుధవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాజీవ్‌చౌక్‌లో దాడి చేసిన వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మాణిక్యం మాట్లాడుతూ..కోరేగావ్‌లో దళితులు శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకుంటుంటే ఓర్వలేని అగ్రవర్ణాలకు చెందిన పలువురు దాడులు చేసి ఓ వ్యక్తి మృతికి కారకులయ్యారని ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్, సీఐటీయూ, మాల మహానాడు, అంబేడ్కర్ సంఘం, అంబేడ్కర్– పూలే సేవాసమితి, జాగృతి సంఘాల నేతలు చిరంజీవి, భీంసేన, అర్జున్, ప్రశాంత్, శివాజీ, రాజ్‌కుమార్, కొటారి నర్సింహులు, పండరి, రహీం పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఎస్సీ కాలనీని సందర్శించిన టీమాస్ ఫోరం సభ్యులు..

నారాయణఖేడ్: అస్సైన్డ్ చేసిన పేదల భూములను ప్రభుత్వం నష్టపరిహారం అందించకుండానే లాక్కోవడం దారుణమని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు అతిమేల మాణిక్యం ఆవేదన వ్యక్తం చేశారు. టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నారాయణఖేడ్ మండలంలోని జూకల్ ఎస్సీ కాలనీని ఆయన సందర్శించారు. ప్రజల జీవన స్థితిగతులపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జూకల్ శివారులోని సర్వేనెం 28/10లో 294 ఎకరాల భూమి ఉండగా, గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిందన్నారు. బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయరాం, మోహన్, అశోక్, చిరంజీవి, తుకారాం పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి జయంతి

నారాయణఖేడ్: మండలంలోని జూకల్ మహాత్మా బీసీ గురుకులంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు పత్తిరి రామకృష్ణ ,మశ్చేందర్, సుధాకర్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, గురుకులం ప్రిన్సిపాల్ పాపారావ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ విశ్వనాథం పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): సావిత్రి బాయి పూలే జయంతిని సిర్గాపూర్ మండలం నల్లవాగు గురుకుల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకట్‌స్వామి, ఐవాన్‌హో, సాయిలు పాల్గొన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని మండలంలోని ముర్కుంజాల్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, యాదగిరి, రాజు, సురేశ్, నాగరాజు, మాధవ్, నామ్‌దేవ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



నారాయణఖేడ్: నివాళులర్పిస్తున్న బీసీ జేఏసీ నాయకులు

మనూరు(నారాయణఖేడ్): మనూరు ప్రభుత్వ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ హృషికేశ్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. త్వరలో కళాశాళలో తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజనం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకారం అందిస్తే స్వీకరిస్తామన్నారు.

Zone Guide

మనూరు ఎంపీడీఓగా శాజీలొద్దీన్

మనూరు(నారాయణఖేడ్): మనూరు ఎంపీడీఓగా శాజీలొద్దీన్‌ను ప్రభుత్వం నియమించింది. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. శాలోద్దీన్ మొదటి పోస్టింగ్ మనూరు ఎంపీడీఓ కావడం విశేషం. శాజీలొద్దీన్‌ను ఎంపీపీ లక్ష్మీగణపతి, జెడ్పీటీసీ సభ్యుడు నిరంజన్, ఎంపీటీసీ సభ్యులు రవి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నేడు గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండలం అంతర్గాం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామజ్యోతి క్రియశీల కమిటీ సభ్యులకు ఈ నెల 4న కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ దేవయ్య బుధవారం తెలిపారు. గ్రామజ్యోతి క్రియశీల కమిటీ సభ్యులు శిక్షణకు హాజరుకావాలని సూచించారు.

నేడు ఉచిత రక్త పరీక్ష శిబిరం

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని తడ్కల్, కంగ్టి గ్రామాల్లో గురువారం ఉచిత రక్త పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. మండలంలోని అన్నీ గ్రామాల్లో ప్రజలకు రక్తంలో షుగర్, హెమోగ్లోబిన్ శాతం, ఎయిడ్స్, తదితర పరీక్షలు నిర్వహించి నివేదికలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ



సంతోశ్‌కుమార్

అంశం : విద్యార్థుల ఆధార్ నమోదు

ఎంఐఎస్ కో ఆర్డినేటర్



మనూరు(నారాయణఖేడ్):

ప్రశ్న: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆధార్ నంబర్ నమోదు ప్రక్రియ ఎలా సాగుతోంది?

జవాబు: మండంలోని ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల ఆధార్ నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ప్రతీ విద్యార్థి వివరాలను నమోదు చేసేందుకు చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న: మండలంలో ఎంత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు?

జవాబు: మనూరు మండలంలో 3,375 మంది, నాగల్‌గిద్ద మండలంలో 3,229 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు.

ప్రశ్న: వలస వెళ్లిన వారి ఆధార్ నెంబర్లను ఎలా సేకరిస్తున్నారు?

జవాబు: వలస వెళ్తున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను సంబందిత సీఆర్‌పీలు వారి ఇళ్లకు వెళ్లి నమోదు చేస్తున్నారు. కానీ ఇప్పటికీ దాదాపు 860 మంది విద్యార్థుల ఆదార్ నంబర్లు నమోదు చెయ్యాల్సి ఉంది.

ప్రశ్న: వారి వివరాలు ఎలా నమోదు చేస్తారు?

జవాబు: వలస వెళ్లిన విద్యార్థులకు సంబందించిన వివరాలు సేకరిస్తున్నాం. సంబంధిత విద్యార్థులకు ఆయా ఫ్యాక్టరీల పరిధి లోనే ప్రత్యేక విద్యాబోధన నిర్వహిస్తాం. గతేడాది కూడా ఇదే విధంగా నిర్వహించాం.

ప్రశ్న: మండలం నుంచి ఇప్పటి వరకు ఎంత మంది విద్యార్థులు వలస వెళ్లారు.

జవాబు: మనూరు, నాగల్‌గిద్ద మండలాల నుంచి ఇప్పటి వరకు అధికారిక లెక్కల ప్రకారం 108 మంది విద్యార్థులు వలస వెళ్లారు. ఇది నవంబర్ సమయంలో వివరాలు. ఇంకా లెక్కరావాల్సి ఉంది. 400వరకు విద్యార్థులు వలస వెళ్లినట్లు అంచనా.



పటాన్‌చెరు:బీహెచ్‌ఈఎల్‌లోని ఎల్ఐజీ నుంచి మాయాబజార్ వెళ్లే గేట్ వద్ద చెత్తతో నిండిపోయింది.దీంతో వాహనదారులు, స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలి. -పంపిన వారు అఖిల్(9966036514)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

మినీ ట్యాంక్‌బండ్‌లు కలేనా!

- చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క
- పట్టించుకోని అధికారులు
- అమలుకు నోచుకోని ప్రభుత్వ హామీ

చెరువులను మినీ ట్యాంకుబండ్లుగా మారుస్తానన్న ప్రభుత్వ హామీలు ఆచరణలో అమలు కావడంలేదు. చెరువులన్నీ గుర్రపుడెక్కతో తేలియాడుతున్నాయి. వ్యర్థాలు నీటిపై తేలుతూ దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పటాన్‌చెరు టౌన్:పట్టణంలోని తిమ్మక్క చెరువు,సాకి చెరువుల్లో కుప్పలుతెప్పలుగా పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించని రాష్ట్ర ప్రభుత్వం చెరువుల ఆధునీకరణ చేస్తామంటూ మాటలకే పరిమితమయిందా...? ఈ దుస్థితిని చూస్తే నిజమే అనిపిస్తోంది.పట్టణంలోని చెరువులన్నీ పట్టించుకోకపోవడంతో గుర్రపుడెక్కలు, పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. చెరువులను మీనీ ట్యాంకుబండ్లుగా మారుస్తామని సీఎం కేసీఆర్ పలుమార్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై మూడున్నరేళ్లు దాటినా పట్టణ పరిధిలోని ఏ ఒక్క చెరువు కూడా ఆధునీకీ కరణకు నోచుకోలేదు.పట్టణంలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువులో పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోయింది.చెరువుకు సమీపంలో ప్రాంత ప్రజలు ఈ వాసనతో శ్వాసకోస వ్యాధులతో ఆనారోగ్యం పాలవుతున్నారు.అధికారులు లక్షల రూపాయలు కేవలం వినాయక నిమజ్జనాల కోసం కొంతభాగం మాత్రమే గుర్రపు డెక్కను తాత్కాలికంగా తొలగించారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గుర్రపు డెక్కలను పూర్తిగా తొలగించి చెరువులను ఆధునీకరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



తిమ్మక్క చెరువులో పేరుకపోయిన గుర్రపు డెక్క

గుర్రపుడెక్కను తొలగించాలి



తిమ్మక్క చెరువులో ని గుర్రపు డె క్కను తొలగించాలి. రాత్రిళ్లు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది.

-శివతేజ,గోన్నెమ్మబస్తీ వాసి

దోమలతో ఇబ్బంది



తిమ్మక్క చెరువులో పెరిగిన గుర్రపు డెక్కతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దోమలు చుట్టు ఉన్న కాలనీలను చుట్టు ముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.రాత్రి పూట దోమలతో చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది.

-నాగరాజు, జేపీ కాలనీ

న్యూస్ బాక్స్

భూములు సర్వే చేయించాలి



వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు):మండలం లోని ఊట్ల గ్రామ శివారులోని 859 సర్వేనం బర్‌గల భూమిలో అక్రమాలు జరుగుతున్నాయని, భూములను సర్వే చేయించాలని సర్పంచ్ శివరాజ్, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, తహసీల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు భూమిని సర్వే చేయించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా ప్రకాశ్‌చారి జన్మదిన వేడుకలు



ప్రకాశ్‌చారితో నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): పులిగిళ్ల ఫౌండేషన్ చైర్మన్, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిళ్ల ప్రకాశ్‌చారి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిన్నారం, గుమ్మడిదల మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రకాశ్‌చారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు చెప్పారు.ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రామచంద్రాపురం(పటాన్‌చెరు):ఎస్‌టీయూ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇన్‌చార్జి ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మైనార్టీల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే



షాదీఖానాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పటాన్‌చెరు :మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని షాదీఖానాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా షాదీఖానా శిథిలావస్థలో ఉందన్నారు. దీనిని కూల్చేసి దీని స్థానంలో నూతన హంగులతో మరొక్క షాదీఖానాను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రామచంద్రాపురం, పటాన్‌చెరు పట్టణాల పరిధిలో జీహెచ్ఎంసీ నిధులతో అందమైన ఫంక్షన్ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు. పటాన్‌చెరులో సైతం మైనార్టీలకు అందుబాటులో ఉండేలా ఆధునిక ఫంక్షన్ హాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో షాదీఖానా పునర్‌నిర్మాణ పనులను చేపడుతామని వివరించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభాకర్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు):గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషిచేస్తున్నానని జిన్నారం జెడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్ తెలిపారు. బుధవారం జిన్నారం మండంలోని కొర్లకుంట గ్రామంలో రూ.1.50లక్షల జెడ్పీ నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థల పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాకర్ మాట్లాడుతూ తన ద్వారా మంజూరైన జెడ్పీ నిధులను జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని వెనకబడిన గ్రామాలకు కేటాయిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు స్తల పరిశీలన పూర్తి చేశామన్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులను ప్రారంభిస్తామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా తనవంతు కృషి ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు రవీందర్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

చెత్తను తొలగించాలి



పటాన్‌చెరు:అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్ఎల్, సాయి భగవాన్ కాలనీల్లో ఏ మూల చూసినా చెత్తే కనిపిస్తోంది. సంత జరిగే చోటు మాత్రం శుభ్రం చేస్తున్నారు. కాని చాలా ఖాళీ జాగాల్లో చెత్తను పడేస్తున్నారు. దాంతో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి.

-ఎం.అశోక్, స్థానికుడు

వెండితెర



ఒక్క క్షణం:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ మిడిల్ క్లాస్అబ్బాయి:
ఎస్‌వి సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
సంగీత(రామచంద్రాపురం)
హలో:
జ్యోతి 70ఎం.ఎం.
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి :
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00

న్యూస్ బాక్స్

ఇన్‌చార్జి ఎంఈఓగా వెంకటేశ్వర్లు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇన్‌చార్జి ఎంఈఓగా హత్నూర ఎంఈఓ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నాలుగు రోజుల క్రితం ఎంఈఓగా పని చేసిన వీరాగౌడ్ ఉద్యోగ విరమణ చెందడంతో ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు బాధ్యతలు వెంకటేశ్వర్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆలయానికి ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని అండూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు కాటా శ్రీనివాస్‌గౌడ్ రూ.1.50లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తాను కూడా భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని, ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పెంటాగౌడ్ పాల్గొన్నారు.

దేవాలయానికి వితరణ

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దేవాలయంలో రూ.2లక్షల విలువైన గ్రానైట్‌ను వేయించేందుకు పులిగిళ్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రకాశ్‌చారి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌చారి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంలో తన వంతుగా గ్రానైట్ వేయిస్తున్నానన్నారు. హనుమ త్కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫౌండేషన్‌ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



ఔట్‌పోస్టును తెరిపించరూ..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎల్ఐజీ కాలనీ బస్టాండు వద్ద ఐదేళ్ల కితం ఔట్ పోస్టును ఏర్పాటు చేశారు. ఏఎస్ఐ స్థాయి అధికారి కానిస్టేబుల్ ఈ ఔట్‌పోస్టులో బాధ్యతలు చేపట్టేవారు. మూడేళ్లుగా ఈ ఔట్‌పోస్టు నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెరిపించాలి.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి





రామచంద్రాపురం, జిన్నారంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పటాన్‌చెరుటౌన్: బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో..



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మండలంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను ఆయన కొనియాడారు. భారతీనగర్ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెల్లాపూర్ గ్రామంలో వడ్డె నర్సింలు, జనార్దన్‌ల ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతిలో గ్రామ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణలు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు రసూల్, మహ్మద్, ప్రకాశ్, ప్రసాద్‌లున్నారు.

పటాన్‌చెరు టౌన్:మహిళాలోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే అని జెడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే సతీమణి సావిత్రిబాయి జయంతిని ప్రతి ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సావిత్రిబాయి పూలేచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చిట్కుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలను జెడ్పీటీసీ సభ్యుడు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాలు, చిట్కుల్ సర్పంచ్ రవీందర్, సుగుణ,గోవర్దన్ రెడ్డి,నిజాముద్దీన్ బాబా,సాయి కుమార్,షకీల్,దీపక్ గౌడ్,డిడి సాయి తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో..

దేశంలో మహిళలకు విద్య అవసరమని గుర్తించి కృషి చేసింది సావిత్రీబాయి పూలే అని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బలరాం అన్నారు.బుధవారం పట్టణంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కాలనీలో నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఉపాధ్యక్షుడు అనిల్, శ్రీనివాస్, రాజశేఖర్,మల్లేష్ ఆశోక్, విజయ్, రమేష్, నాగరాజు, కిట్టు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు జ్ఞానమాల, ఎలీన్‌రాణి, నాయకులు పుట్టి భాస్కర్, స్వామి, ప్రవీణ్, వినయ్‌లున్నారు.

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం డాక్టర్ అరుణకుమారి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అందు బాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

భూసార పరీక్షలు తప్పనిసరి

జిన్నారం(పటాన్‌చెరు):రైతులు భూసార పరీక్షలనుతప్పక చేయించుకోవాలని ఏఈఓ మనోజ సూచించారు. బుధవారం జిన్నారం మండలంలోని అండూర్ గ్రామంలో రైతుల పంట పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా మనోజా మాట్లాడుతూ ప్రతి రైతు సాగు భూమికి సంబంధించిన మట్టి పరీక్షలను తప్పక చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అండూర్ రైతులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో గ్రామసభ

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎంపీడీఓ సుమతి సూచించారు. బుధవారం గుమ్మడిదల గ్రామంలో సర్పంచ్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీఓ సుమతి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతోందన్నారు. తహసీల్దార్ గోపాల్, నాయకులు దేవేందర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి ,పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: ధాన్యం సేకరణ
పి.రాఘవేందర్‌రెడ్డి
పీఏసీఎస్ చైర్మన్



పటాన్‌చెరు:

ప్రశ్న:ధాన్యం ఇతర కొనుగోళ్లకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జవాబు:ధాన్యం కొనుగోలు కోసం పటాన్‌చెరు పీఏసీఎస్ కార్యాలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. తూకాల్లో మోసం లేకుండా, రైతులకు ఇతర ఇబ్బందులేవి లేకుండా బస్తాలతో పాటు తాగునీరు, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశాం

ప్రశ్న: ధాన్యం కొనుగోలు తర్వాత బిల్లు పొందడంలో రైతులు ఇబ్బందులు ఎవైనా పడుతున్నారా?

జవాబు: అలాంటిదేమీ లేదు. నేరుగా నగదు ఇవ్వడం లేదు. రైతులు వారు తెచ్చిన వరి లేదా ఇతర ఏ ఉత్పత్తులకైనా మార్కెట్ రేటు ప్రకారం ఆ రోజు కొనుగోలు చేసిన మొత్తాన్ని లెక్క కట్టి రసీదులు ఇస్తాం. అదే రోజున లేదా ఆ తరువాత రోజు ఆ సొమ్ము రైతుల ఖాతాల్లో చేరుతుంది.

ప్రశ్న: ప్రతి ఏటా ఎంత మేర వరి ధాన్యం సేకరిస్తున్నారు? ఆ ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తున్నారు? తెలపగలరు?

జవాబు: ప్రతి ఏటా 120 టన్నుల ధాన్యం వస్తుంది. నిల్వకు ఏలాంటి ఇబ్బంది లేదు. తాజాగా మార్కెటింగ్ శాఖ గిడ్డంగులు కూడ అందుబాటులోకి రానున్నాయి.

ప్రశ్న: ఈ ప్రాంతంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.? ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనకు ఎలాంటి కదలిక కనపడటం లేదు?


జవాబు: త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

ప్రశ్న: .మీ సొసైటీ తరపున రైతులకు రానున్న రోజుల్లో ఎలాంటి సేవలను కొత్తగా అందిస్తారు?

జవాబు:త్వరలోనే పటాన్‌చెరులో రైతులకు ఇతర వినియోగదారుల కోసం జిల్లా సహకార బ్యాంకు శాఖను ఏర్పాటు చేయనున్నాం. జీహెచ్ఎంసీ అనుమతుల కోసం వేచి ఉన్నాం. పటాన్‌చెరు పీఏసీఎస్ ఆవరణలోనే బ్యాంకు శాఖ భవనాన్ని కూడా నిర్మించనున్నాం.



హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021



సదాశివపేట రూరల్(సంగారెడ్డి):హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్రీ గాడ్స్ ను ఉపాధి హామీ కార్యాలయ ఆవరణలో ఇలా చెల్లా చెదురుగా పడేశారు.ఒకవైపు గ్రామంలో నాటిన మొక్కలకు రక్షణ కరువై పశువులు తింటూ ఉంటే మరోవైపు ఇలా పడెయ్యడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

వృథాగా నీటి పరీక్ష కిట్లు

- కాల పరిమితి ముగిసిన రసాయనాలు
- తాగునీటి కలుషితంపై చర్యలు శూన్యం
- మినరల్ వాటర్‌ను కొనుగోలు చేస్తున్న ప్రజలు



కాల పరిమితి ముగిసిన నీటి పరీక్ష కిట్ల రసాయనాలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):మండలంలోని నీటి పరీక్షా కిట్లు వృథాగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ జలాన్ని అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటూ మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా కిట్లు పంపిణి చేసింది.ఆ కిట్లతో ఆయా గ్రామాల్లో రక్షిత పథకాల నీటిని పరీక్షించి తాగేందుకు అనువుగా ఉన్నాయో.. లేదో తెలుసుకోవాలి . సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీలకు పంపిణి చేసిన నీటి పరీక్ష కిట్లు మూలకు చేరడంతో పాటుగా వాటి కాలపరిమితి కూడా ముగిసింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందజేయాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ నీటి సరపరా శాఖ ఆధ్వర్యంలో పంచాయతీలకు నీటి నాణ్యత పరీక్ష కిట్లను అందజేశారు.వీటి కోసం ఒక్కోదానికి ప్రభుత్వం రూ2,500 వెచ్చించింది.విలువైన పరీక్ష కిట్లు కాలపరిమితి ముగిసి పంచాయతీలో మూలుగుతున్నా పట్టించుకొనే వారే లేకుండా పోయారు.దీంతో ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో రూ.లక్షలు ఖర్చు చేసి పంపిణీ చేసినా ఫలితం లేకుండా పోతోంది.పంచాయతీల పర్యవేక్షణలో ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు, పంచాయతీ సిబ్బంది నీటి పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పట్టించుకునేవారే కరువయ్యారు. నిబంధనల ప్రకారం ప్రజలకు అం దించే తాగునీటిని పం చాయతీ సిబ్బంది వారానికి పరీక్షలు జరి పించాలి.ఒక్క చిన్న సీసాలో నీళ్ల తీసుకోని24 30గంటల వరకు నీటి పరీక్ష కిట్లతో పరిశీలించాలి.సీసాలో ఉన్న నీళ్ల నలుపు రంగు లోకి మారితే అందులో బ్యాక్టీరియా ఉన్నట్లు నిర్ధారించుకోవాలి.రెండో సారి సీసాలో నీళ్ల తీసుకోని పరిశీలించినప్పుడు నల్ల రంగులోకి మారితే వెంటనే ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉన్న ఎక్కడా అమలు కావడం లేదు.దీంతో గ్రామాల్లో సరఫరా చేసే తాగునీటి వల్ల ప్రజలు అస్వస్థతకు గురై జేబులను గుల్ల చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో గ్రామాల ప్రజలు ఎక్కువగా ప్రైవేట్ ప్లాంట్ల ద్వారా శుద్ధ జలాన్ని కొనుగోలు చేసి తాగుతున్నారు.దింతో గ్రామాల్లో అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా నీటి శుద్ధి కేంద్రాలు వెలుస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శుద్ధ జలాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తవి సరఫరా చేస్తాం

గ్రామ పంచాయతీలకు సరఫరా చేసిన నీటి పరీక్ష కిట్ల రసాయనాల కాలపరిమితి ముగిసితే మళ్లీ కొత్త వాటిని సరఫరా చేస్తాం.గ్రామాల్లో సరఫరా అయ్యే నీటిని ప్రజలు అవసరాలకే వాడుకుంటున్నారు.తాగడానికి మినరల్ వాటర్ ఉపయోగిస్తున్నారు.నీటి పరీక్ష కిట్లు వాడాలి,వాడొచ్చు, వాడుతున్నాం అంటూ ఈవోపేఆర్టీ సమాధానం ఇచ్చారు.

–సుజాత నాయక్,ఈవోపీఆర్డీ

న్యూస్ బాక్స్

సన్నిధానానికి తరలిన స్వాములు



సంగారెడ్డి టౌన్: అయ్యప్ప సన్నిధానానికి పట్టణ అయ్యప్ప స్వాములు బయలుదేరి వెళ్లారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీశైలం గురుస్వామి పర్యవేక్షణలో స్వాములు ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమలకు తరలివెళ్లారు. ఇరుముడి ధరించిన వారిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలన అధికారి ప్రసాద్, వీర్‌కుమార్ స్వామి, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు శ్రీశైలంగౌడ్, గురుస్వామి, సాగర్, తదితరులు ఉన్నారు.

హాస్టల్‌ను సందర్శించిన గిరిజన సంక్షేమాధికారి



హత్నూర(సంగారెడ్డి): మండలంలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమాధికారిణి మాణెమ్మ బుధవారం రాత్రి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు బెడ్‌షీట్‌లు,ఉన్ని బ్లాంకెట్లలను అందజేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

గ్రామజ్యోతిపై అవగాహన

హత్నూర(సంగారెడ్డి):గ్రామంలో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకునేల చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులకు అధికారులు సూచించారు. బుధవారం హత్నూర గ్రామ పంచాయతీలో గ్రామ జ్యోతి కార్యక్రమంపై పంచాయితీ పాలక మండలికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ చందర్‌నాయక్ మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ప్రతి కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. సర్పంచ్ జయశ్రీశివ శంకర్‌రావు, కార్యదర్శి మాణిక్యం, గ్రామాక్యసంఘం అధ్యక్షురాలు జనాబాయి, వీఓఏలు లక్ష్మయ్య, కవిత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో సర్కార్ విఫలం



మన్‌సాన్‌పల్లిలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి):ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి అన్నారు. మండల పరిధిలోని గంగారం, మాందాపూర్, మన్‌సాన్‌పల్లి, మాచెపల్లి గ్రామాల్లో బుధవారం టీమాస్ సభ్యులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి మూడేళ్ల గడుస్తున్నా గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచాయన్నారు. గ్రామాలు అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు అందాల్సిన పథకాలు ఏవి కూడా అందడం లేదన్నారు. రైతులకు రుణామాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఖమ్మంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే రైతులకు బేడీలు వేసిన చరిత్ర టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సామాజిక తెలంగాణ కోసం ప్రజలతో మమేకమై ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో టీమాస్ మండల కన్వీనర్ రాంచందర్, నర్సింహారెడ్డి, బాబురావు, రాజయ్య, మొగులయ్య, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

విద్యుత్ వైర్లు సరిచేయాలి



సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను సంబంధిత అధికారులు వెంటనే సరిచేయాలి. విద్యుత్ వైర్ తెగిపడిన విద్యుత్ ఆధికారులు సరిచేయకపోవడంతోనే వెంకటాపూర్‌కి చెందిన రైతు మరణించాడు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరిచేయాలి.

–బక్కన్న, ఆత్మకూర్

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన

హత్నూర(సంగారెడ్డి):మంద కృష్ణమాదిగ శాంతియుతంగా వర్గీకరణ కోసం ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నగేష్, పెంటయ్య, ప్రవీణ్, రాజు, శంకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లను సందర్శించిన ఎంఈఓ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):పదో తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఫలితాలను సాధించేందుకు మండలంలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ దండు అంజయ్య సూచించారు.బుధవారం బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేటతో పాటుగా పలు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పది ప్రత్యేక తరగతులను పరిశీలించారు. సీఆర్పీలు నగేష్, నిరంజన్, మెసెంజర్ లక్ష్మణ్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంగారెడ్డి జోన్:తెలంగాణ వస్తే బతుకులు మారుతాయంటూ బంగారు తెలంగాణ పేరుతో మూడున్నరేళ్లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలను విస్మరించిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, టీమాస్ నాయకులు సాయిలు అన్నారు. బుధవారం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో టీమాస్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సర్వేలో టీమాస్ సభ్యులు రాంచందర్, నగేష్, దేవయ్య, సత్తయ్య, వీరేశం, కృష్ణ, గణేష్, మల్లేశం, భారతమ్మ , గోపాల్‌లున్నారు.

సావిత్రిబాయికు నివాళి

టీమాస్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా బాలిక విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన మహత్మ సావిత్రిబాయి పూలే ఎందరికో ఆదర్శమన్నారు. నేటి సమాజంలో వారి స్ఫూర్తి అనుసరణీయమన్నారు. టీమాస్‌నాయకులు ఉన్నారు.



హెచ్చరిక బోర్డులేవి?

సంగారెడ్డి టౌన్:పట్టణ ప్రధాన రహదారిపై ఇసుక ట్రాక్టర్‌ను ఉంచడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. డివైడర్ పనుల్లో భాగంగా ఇసుక ట్రాక్టర్‌ను ఐటీఐ సమీపంలో రోడ్డుపై నిలిపి ఉంచారు. అధికారులు స్పందించి హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి





హత్నూర: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రాజయ్య, సంగారెడ్డి రూరల్: మాట్లాడుతున్న ఎంపీ ఖాజ



కొండాపూర్: మాట్లాడుతున్న కూన వేణు



మంజీరా స్పోర్ట్ క్లబ్ ఆధ్వర్యంలో..





సదాశివపేట రూరల్: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు, సంగారెడ్డి జోన్: గిరిజన నాయకుల ఆధ్వర్యంలో..



సంగారెడ్డి జోన్: ఓడీఎఫ్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు



టీజేఏసీ ఆధ్వర్యంలో

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



సదాశివపేట(సంగారెడ్డి):అత్యవసర సమయంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న నిర్భాగ్యులకు, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 63 మంది లబ్ధిదారులకు రూ.19.62 లక్షల విలువైన చెక్కులను బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పెద్ద గొల్ల అంజనేయులు, కొండాపూర్ ఎంపీపీ విఠల్, ఆత్మ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కంది, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణాగౌడ్, సదాశివపేట, సంగారెడ్డి, కంది, కొండాపూర్, మండలాల పార్టీ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, అశోక్, చేర్యాల ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు చిన్న, రత్నాకర్‌రెడ్డి, మైముద్, ఆరిఫోద్దిన్, రాధాకృష్ణ, రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

సంగారెడ్డి జోన్: మహారాష్ట్రలో దళితులపై దాడులు చేస్తున్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ– టీమాస్ ఆధ్వర్యంలో బుధవారం కొత్త బస్టాండ్ ఎదుట నిందితుల దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాజయ్య, అనంతయ్య , యాదవరెడ్డి, రవి,రమేష్, శివకుమార్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అంశం: పట్టు పరిశ్రమ



లత, పట్టు పరిశ్రమ అధికారి

సంగారెడ్డిజోన్ :

ప్రశ్న: జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి? తెలపగలరు?

జవాబు: ప్రస్తుతం జిల్లాలో 250 ఎకరాల్లో మల్బరీతోట సాగు అవుతోంది. అదనంగా 38 ఎకరాలకు విస్తరించింది. వచ్చే ఏడాది 300 ఎకరాలకు ప్రణాళికలు రూపొందించుకున్నాం.

ప్రశ్న:ఉత్సాహం చూపడానికి కారణం ఏమిటి?

జవాబు:మార్కెట్‌లో ఆశాజనకమైన ధర ఉంది. దీంతో పాటు సంవత్సరం పొడవునా ఐదు నుంచి ఆరు లక్షల వరకు అన్ని ఖర్చులు పోగా మిగలడంతో నూతనంగా వ్యవసాయంలోకి వస్తున్న యువత సాగు వైపు ఉత్సాహం చూపుతున్నారు.

ప్రశ్న: మల్బరీ సాగుకు ప్లానిటేషన్ ఎలా?

జవాబు:ప్రస్తుతం వచ్చే ఏడాది కోసం రెండు లక్షల మొక్కలను సంస్థ నర్సరీలో పెంచుతున్నాం. ఔత్సాహికులైన రైతాంగానికి ఇప్పటి నుంచి జూన్ వరకు నర్సరీలో మొక్కలను పెంచుకోవాలి. అందుకోసం రూ.7వేల వరకు సబ్సిడీ ఉంటుంది.

ప్రశ్న: నాటిన మొక్కలు ప్రతిఫలం ఎప్పుడు ఇస్తాయి?

జవాబు: పదిహేను ఏళ్ల పాటు శాస్త్రవేత్తలు సూచించిన మేరకు ఎరువులు, పశువుల పెడను వేసుకుంటే మంచి నాణ్యత గల ఆకులు రావడం వల్ల నాణ్యమైన గుడ్లు వస్తాయి. వాటి ఆధారంగానే మెరుగైన ధరలు మార్కెట్‌లో ఉంటాయి.

ప్రశ్న: మార్కెట్ సదుపాయాలు ఎక్కడెకక్కడ ఉన్నాయి?

జవాబు:తెలంగాణలో హైదరాబాద్, జనగాం, ఆంధ్రప్రదేశ్ హిందూపురం, మదనపల్లి, కర్ణాటక రాంనగర్ ఉన్నాయి.

ప్రశ్న: మార్కెట్‌లో దళారీ వ్యవస్థ ఎమైనా ఉందా?

జవాబు: మార్కెట్‌లో దళారీ వ్యవస్థ లేదు. పారదర్శకంగా గుడ్డు నాణ్యతను బట్టి అధికారులు నిర్ణయించిన ధరకు ఓపెన్ యాక్షన్‌లో కొనుగోళ్లు జరుగుతాయి.